# పరిత్యాగం

శ్రీ వై. సూర్యనారాయణ

స్కూకే, సుందరమ్మ బద్ద ఫిడేలు రెండేండ్లుగా నేర్చుకుంది. నెలకు పది రూపాయలు సంగీతం చెప్పినందుకు వాళ్ళిచ్చేవారు, సుందరమ్మకు. ఉన్నట్లే వుండి సీత అత్తారింటికి వెళ్ళిపోవడంతో, ఆ వచ్చే పది రూపాయలూ పోయినాయి. సుందరమ్మ ఆలోచనలో పడింది. “సుందరమ్మగారూ!” అన్న పిలుపు వినబడింది. ఎవరా అనుకుంటూ వాకిలి తీసింది.

“నేనమ్మా, వెంకయ్యనూ!” అన్నాడు నెత్తిమీది రుమాలు తీస్తూ వెంకయ్య.

“రా వెంకయ్యన్నా! విసుల పదినాళ్ళ గా పాటకు రాలేదేమా! అనుకుంటున్నా. మా రామును అడిగి రారా అంటే, సరేనన్నాడే గాని, వాడు పోయినట్టు లేదు. ఊరికెళ్ళిపైనా వెళ్ళిందా!” అని సందేహంగా అడిగింది సుందరమ్మ.

“లేదమ్మా! పెద్దపిల్లయింది. నిన్ననే స్నానం. అందుకనే, బడికూడా చాలించాము. ఈడొచ్చిన పిల్ల వీధిలో తిరగటం బాగులేదని, వచ్చిన చదువుచాలన్నా! ఏం? వుద్యోగాలు చెయ్యాలా! ఏమన్నా? తద్దు ఖాయమైంది. చాలు! చాలు!” అన్నాడు వెంకయ్య.

“అవునులేం దన్నయ్యా! అదే మంచిది. మరి సంగీతం చాలించినట్టేనా! పాపం! ఇప్పుడిప్పుడే కృతులు ప్రారంభించింది.”

“అందుకేనమ్మా! నిన్నడిగి పోదామని వచ్చా.”

“ఏమడగడానికి చెప్పిస్తామా? చాలిస్తామా? అనా!”

“కాదమ్మా! చెప్పించాలనే. మరి నీవు యింటిదాకా వచ్చి చెబుతావో లేదో—కనుక్కుందామని” అని కొంటుకగా అన్నాడు వెంకయ్య.

“తెలిసికూడా అడిగితే యేం చెప్పనన్నయ్యా. ఆయన గొప్పగా బ్రతికినందుకు, నేను సంగీతపాఠాలు చెప్పడమే హీనం. ఏదో బ్రతికడం కష్టమనడంవల్ల ఇదైనా చేస్తున్నాను. ఎప్పుడైనా, నేను వీధిలో నుంచోటమైనా చూసినావా వెంకయ్యన్నా! నా కర్మ చెడి ఇలాగైనాను.” సుందరమ్మ కండ్లు ఏకధారగా కారినాయి. “మరేమనుకోకమ్మా! వస్తానూ!” అంటూ వెంకయ్య రుమాలు సవరించుకుంటూ లేచిపోయాడు.

నెల పుట్టే ముందుగానే వస్తూవున్న యిరవై రూపాయల ఆధారం ఒక్కసారే ఆగిపోయింది. వుండే యిలుదప్ప సుందరమ్మకే ఆధారమూ లేదు. పాతికేండ్లు నిండీ నిండని, యౌవనంలోనే ప్రాణప్రదమైన భర్త గతించాడు ఆమెకు అన్ని ఆశలూ, ఆధారమూ పంచ్రెండేండ్ల పిల్లవాడు రామే! ఆ కొడుకు పెద్దవాడై తన వంశం నిలుపుతాడని కొండంత ఆశతో బ్రతుకుతూంది, సుందరమ్మ. ఆమె, మగడు, కృష్ణశర్మ—మహాకవి. కానీ, అల్పాయుష్కుడై—చిన్నతనంలోనే మరణించాడు. ఆరంభించిన కావ్యం, అర్ధమైనా కాకముందే, ఆయన మరణించాడు. ఆయన పేరింకా కవిలోకం మరువలేదు. బ్రతికిన నాలుగు రోజులూ కృష్ణశర్మ దివ్యజ్యోతిలా వెలిగాడు. తండ్రి పేరు, కొడుకు నిలబెడ్తాడని, ఆ కొడుకును జూచుకొని మురిసి, బ్రతుకుతూంది, పాపం! సుందరమ్మ. ఆ సాధ్వి, అంత దరిద్రంలో కూడా యిలువిడచి బయటకురాదు. వున్నా, లేకున్నా, ఆ తల్లి, కొడుకు లోరుల నడగరు.

సుందరమ్మ వీధితలుపు వేసుకొని లోనికెళ్ళింది. ఇంతలో వీధిగుమ్మంలో “అమ్మా! అమ్మా!” అంటూ, రాము కేక వేశాడు. తొమ్మిదైనా కాలేదే, అప్పుడే బడినుండి ఎందుకొచ్చాడో అనుకుంటూ వచ్చి వాకిలి తీసింది.

“ఏం నాయనా అప్పుడే వచ్చావు. ఎవరన్నా యేమైనా అన్నారా నాన్నా! చెప్పమ్మా! బంగారుకదూ!” అని అడిగింది. రాముకు కళ్ళంట నీరు గారాయి. ఏమీ చెప్పలేకపోయాడు.

“ఎందుకునాన్నా! ఎవరైనా కొట్టారా! చెప్పు తండ్రీ!” అని బిడ్డను నిమురుతూ అడిగింది. తల్లి కండ్లల్లోకి చూచాడు. ఆమె కూడా తడిబెట్టుకుంది. ఇంతలో వీధితలుపు తీసుకుంటూ ప్రక్కయింటి పాప, శాంత వచ్చింది. రాము యేడవడం శాంత చూచింది. శాంత కూడా యేడ్చింది. రాము శాంతను చూడగానే అదేమిటో తోచింది. దుఃఖం తగ్గింది.

“ఏం, శాంతా! అయ్యవారు నిన్ను పొమ్మన్నారా!”

“లేదు రామూ! నేనే వచ్చేశాను.”

“ఎందుకూ! నీకు పుస్తకాలున్నాయిగా!”

“ఔను! కానీ, నీవొచ్చేస్తూంటే, నేనూ వచ్చేశాను.”

“అయ్యవారు కోప్పడలా?”

“తల నొస్తూందని—అబద్ధం చెప్పి వచ్చాను.”

“మరి, అబద్ధా లెందుకు చెప్పావూ?”

“నీతోగూడా వచ్చేస్తామని—అలా చెప్పాను. లేకుంటే వచ్చేదాన్నిగాను.”

శాంత మాటలు వింటూంటే సుందరమ్మకెంతో ముద్దొచ్చింది. పుస్తకాలు లేవని అయ్యవారు రామును యింటికి పొమ్మన్నారని అర్థమయింది.

“రేపు కొనుక్కుంటానని చెప్పకపోయినా, రామూ!” అంది తల్లి కొడుకుతో.

“అదిగాదమ్మా! ఈ దినం ఇన్స్పెక్టర్ వస్తాడట. అందుకని నిన్ననే చెప్పారు; పుస్తకాలు తెచ్చుకోవాలని, మంచిబట్టలు వేసుకోవాలనీ! మరి, నీ దగ్గర లేదని చెలిపి ఊరుకున్నా! రాత్రి పాఠాలన్నీ చదువుకున్నా! అమ్మ పుస్తకాలు లేకపోతే—ఇన్స్పెక్టర్ కోప్పడుతాడట. రాముకున్న వాటిని చూచేదట” అని కొడుకు నచ్చచెప్తూంటే, ఆ పేద తల్లి గుండె తరుక్కుపోయింది. ఇంట్లో కానీకూడా లేదు.

శాంత పరుగెత్తుకుంటూ పోయి ఐదు రూపాయల నోటు తెచ్చి రాముకిచ్చింది.

సరసమ్మగారు, ప్లీడరు శ్యామారావుగారి భార్య. శ్రీమంతులు. లక్షల కొలది ధనమూ, వీశలాది బంగారమూ, కొన్ని నూర్ల యెకరముల మాగాణీ గలిగి, ఆ జిల్లాలోనే గాక, కోస్తాలో కూడా బాగా పేరున్నవారు. శ్యామారావు పేరుబొందిన ప్లీడరు. అంతే గాక, ధర్మము. ఆయనంటే, అందరికూ, భయభక్తులూ, గౌరవమూ వుంది. కానీ, ఆ దంపతు లిద్దరూ నిరాడంబర జీవులు. చదువుకునే బీద పిల్లాళ్ళకు స్కాలర్‌షిప్పులు, శ్యామారావుగారు వాళ్ళ తల్లిదండ్రుల పేరట యేర్పాటు చేశారు. సరసమ్మ జాలి గుండె గలది. ఆ కుటుంబానికి శాంత ఒక్కతే



"లేను రామూ నేనె వచ్చేశాను" అన్నది శాంత

వుండేది. ఆ పిల్లే స్వంతంగా అనుకొని బ్రతుకుతున్నారా దంపతులు. శాంతకు పదకొండేండ్లుంటాయి.

బడి వదిలిపెట్టారు. ఇనస్పెక్టర్ రామును చాలా మెచ్చుకున్నాడు. మొదటి బహుమానాలన్నీ అతనికే వచ్చినాయి. శాంతకు దారంతో చేసిన బొమ్మలకుగాను ఒక బహుమతి నిచ్చారు. ఆనాడు బడికి శెలవిచ్చారు. పిల్లలంతా సంతోషంతో యిండ్లకు పోతున్నారు.

"నిజానికి యీ బహుమానాలన్నీ నీవే శాంతా!" అన్నాడు రాము.

"నావైతే, మరి యినస్పెక్టరు నీకెందుకిచ్చాడూ!" అని ఫక్కున నవ్వింది శాంత.

"అది కాదు శాంతా! నీవు మీ అమ్మతో చెప్పి డబ్బులు లేకపోయివుంటే, నే నింట్లోనే వుండిపోయేవాడను. అప్పుడు నాకివి వచ్చేవి కాదుగా!"

"అదా సంగతి! నా కోడి, కుంపటి లేకపోతే, ఊరెలా తెల్లారుతుందో మా చూస్తా మనిందట ఒక అవ్వ! నే లేకపోతే ఇంకెవరూ లేరా! వాళ్ళ దగ్గర డబ్బు ఉందిగా!"

"అది కాదు శాంతా! డబ్బున్నవాళ్ళందరికీ, ధర్మబుద్ధి వుంటుందా! అంతా నీ వల్ల, మీ అమ్మవల్ల, జాలిగుండె వాళ్ళనుకుంటావు నీవు. లోకం తీరే వేరు శాంతా! ఇంకా కావలిస్తే మా అమ్మ నడుగుదాం రా! ఆమెకు బాగా తెలుసు. మా నాన్న చచ్చిపోయాక, బంధువులు మా గడప తొక్కడం మానేశారట. మేం బీదవాళ్ళమని — వాళ్ళనే మిమ్మంటామోనని భయం."

"ఇప్పుడా గొడవెందుకు రామూ! త్వరగా యింటికి పోదాం పద."

"ముందు మీ యింటికిపోయి — మీ అమ్మకివి చూపించి, ఆనక మా యింటికి పోవచ్చులే" అంటూ రామూ, శాంతా సంతోషంగా పరుగెత్తారు. ఇంట్లో బడి విడిచే వేళయిందని — సుందరమ్మ కొడుకు కోసం వాకిలి దాటి బయటికి వచ్చింది. ఎదురుగా రామూ, శాంతా చేతులలో యేవో పట్టుకొని సంబరంతో వస్తున్నారు. సుందరమ్మ మనసులోనే మురిసిపోయింది.

"అత్తయ్యా! అన్ని మొదటి బహుమానాలు రామూకే. నే చెప్పలేదూ!" అన్నది శాంత. సుందరమ్మ, వాకిలి చిలుకు పెట్టి వాళ్ళతో కూడా నరసమ్మగారింటికి వెళ్ళింది.

"అమ్మా! అమ్మా! చెప్పలేదటనే, అన్ని బహుమానాలు రామూకే వస్తాయని? చూడు! మొదటి బహుమానాలన్నీ రామువే. ఇనస్పెక్టర్ రామును చాల మెచ్చుకున్నాడు" అంటూ శాంత నరసమ్మ చేయి పట్టుకొని, వంట యింట్లోనుండి లాక్కొచ్చింది. నరసమ్మ రాముకిచ్చిన బహుమానాలు చూచి చాల సంతోషపడింది.

"బాగా చదువుకొని — బుద్ధిమంతుడవని పించుకొని, మళ్ళీ మీ నాన్న పేరు నిలబెట్టు నాయనా! మీ నాన్న వుంటే ఎంత సంతోషపడేవాడో! పాపం!" అని విచారపడింది నరసమ్మగారు. ఆ మాత్రమైనా జాలిపడే వాళ్ళెవరూ ఆ కుటుంబానికి లేరు.

"పుస్తకాలు కొనుక్కోగా — యింకా రెండు రూపాయలు మిగిలాయత్తా! ఇవిగోండి!" అని రాము తీసిచ్చాడు. కాని నరసమ్మ తీసుకోకుండా —

"ఉండనీలే నాయనా! మరే పుస్తకాలైనా కొనుక్కోవచ్చులే! నా దగ్గరుంటే ఇంటి ఖర్చైపోతుంది".

భోజనాలకు వేళ కావడంతో సుందరమ్మ నరసమ్మ దగ్గర సెలవు తీసుకొని కొడుకుతో యింటికి వెళ్ళింది.

ఆ రోజుల్లోనే శ్యామారావు గారింటికి ఆయన చెల్లెలు, శారదమ్మ గారు వచ్చారు. ఆమెకు గిరిజ అనే కూతురూ, సోమశేఖరు అనే కొడుకూ వున్నారు. పిల్లలను కూడా తెచ్చింది శారదమ్మ. ఇంటికి బంధువులు రావడంతో నరసమ్మ గారూ, వాళ్ళు మామిడి తోటకు వన భోజనానికి పోదలచారు. శాంతకూ, శారదమ్మ బిడ్డలకూ, కొత్త బట్టలు కుట్టించింది. ఇక తెల్లవార్తే కార్తీక పున్నమ. వన భోజనానికి పోవాలి. రాము కూడా వన భోజనానికి వస్తే బాగుంటుందని శాంతకు బుద్ధి పుట్టింది. ప్రక్కింటి కెళ్ళింది.

"రాముా! రాముా!—రాము లేడత్తా!" సుందరమ్మ నడిగింది.

"పెరట్లో చెట్లకు పాదులు దీస్తూన్నాడమ్మా! చూడు పో! అన్న మాట విని తగా సరిగా శాంత రాము పాదులు చేసే చోటికి పోయింది.

"పాదులు నేను చేస్తా రాముా!"

"వద్దు శాంతా! మీ అమ్మా వాళ్ళు చూస్తే యేమైనా అనరూ! మీ యింట్లో చెట్లకు పాదులు చెయ్యకూడదూ!"

"మా యింట్లో నౌకరు సుబ్బన్నే చేస్తాడు. నన్ను చెయ్యనీడు."

"సరే గానీ, రేపూ మర్నాడూ కనీ—అది బారాలు శలవు కదూ! వనభోజనానికి విడదాము వస్తావా?"

"మీ యింటి కెవరో బంధువు లొచ్చినట్లుంది కదూ! మీ రంతా పోదామనుకున్నారా!"

"అవును. మా మామిడితోటకు పోవాలంది, మా అమ్మ. నీవూ రా రాముా! బాగుంటుంది!" అనింది శాంత అతడు లేకుంటే పోవడ మిష్టంలేక.

"నే నెలా గొచ్చేది శాంతా! ఈ చిరిగిన గుడ్డలూ—నేనూ! మీ వాళ్ళంతా నవ్వరూ!"

"అత్తయ్యనడిగి కొత్త గుడ్డలు వేసుకొని రా పోదాం!" అన్న శాంత మాటకు రాముకు బదులు చెప్పడానికి నోరాలేదు.

"రావటం నీ కిష్టం లేదూ! రాముా!" అని మళ్లీ శాంత అడిగింది.

"అది కాదు శాంతా! మా అమ్మ చెప్పిన సంగీతం పాఠాలు రెండూ ఆరి పోయాయి వస్తూన్న ఆ యిరివై రూపాయలూ నిల్చిపోయాయి. ఎలాగ అడిగినా, మా అమ్మ [illegible] [illegible] [illegible] అని [illegible] అన్న రాము మాటకు శాంత మనసు [illegible] ఇంతలో ఆమె కేదో తోచినట్లయింది. రాముని చూచి నవ్వింది.

"రాముా! అయితే నీకో మంచిమాట చెప్పనా! ముందు నీవు నవ్వితేగాని చెప్పను" అనింది శాంత. శాంత వాలకం రాముకర్థం కాలేదు. ఆమె చేష్టలకు రాముకు నవ్వొచ్చింది. అతనితో కూడ శాంతా నవ్వింది.

"ఏమిటా మాట—చెప్పు మరీ!"

"చెప్పనా! నేను అత్త దగ్గర సంగీతం నేర్చుకుంటానని మా అమ్మకు చెబుతాను. అమ్మతో చెప్పి—అత్తయ్యకు దండిగా డబ్బు లిప్పిస్తాను. సరేనా?" అంటూ శాంత యింటికి పరిగెత్తింది. నిముసంలోకి నరసమ్మను వెంట దీసుకొచ్చింది. సుందరమ్మ రాముకు తల దువ్వుతూంది. నరసమ్మ గారొచ్చేటప్పటికి కామె లేచి చాప వేసింది.

"రాండి నరసమ్మ గారూ! కూర్చోండి బంధువు లొచ్చినట్లుందింటికి—మీ ఆడబిడ్డ గారేనా!" అని అడిగింది సుందరమ్మ. నరసమ్మను.

"ఔనమ్మా! మా ఆడబిడ్డా పిల్లలూ వచ్చారు. రేపు వన భోజనానికి వెడతాము. రామును పంపించూ! శాంత వాడు లేకుండా వనభోజనం తిన కిష్టం లేదంటుంది."

"వాడెందుకు లెండి నరసమ్మ గారూ! పసి పిల్ల శాంత మాటలకేమి లెండి—శాంతా! నీవు పోయిరామ్మా! మరింకోసారి మనమంతా పోదాంలే!" అనింది సుందరమ్మ.

"ఏమనుకోకు, పసిపిల్లలు కదమ్మా! చిన్న తనాన్నించీ ఇద్దరూ పొరుగున ఆడుకు నేవాళ్ళు సావాసంతో ఒకర్ని విడిచి ఒకరుండరు! మా సుబ్బన్నను బజారుకు పంపించి, రాముకు లాగు, చొక్కాలు తెమ్మన్నాను. తప్పకుండా పంపించాల" అని నరసమ్మ గారనే సరికి మరి సుందరమ్మ కాదనటమెలా?

"అత్త దగ్గర పాట నేర్చుకుంటానమ్మా! ఫిడేలు నేర్పించమని చెప్పు!" అని శాంత అమ్మకు మనవి జ్ఞప్తి చేసింది.

"అన్నట్లు మరిచాను, మా శాంత ఫిడేలు నేర్చుకోవాలంటూంది సుందరమ్మ గారూ! ప్రక్కనే వున్నారూ! మీ దగ్గరే చెప్పించాలనుకున్నాను. అది కూడా మరొకరి దగ్గరా నేర్చుకోదట. వాళ్ళ నాన్నతో కూడా కొత్త ఫిడేలు కొని తెమ్మనింది. ఇప్పుడే గొడవ పట్టుకుంటోంది. మా వాళ్ళతో మాట్లాడ్డానికి వచ్చారు; వాండ్రనో మంచి ఫిడేలు తెమ్మని నూరు రూపాయలిచ్చి పంపారు దగ్గరలోనే సుందరమ్మ గారూ మంచి రోజు చూసి ప్రారంభిస్తాము" అనింది నరసమ్మ.

"శాంత, అనుకుంటే మాట [illegible] [illegible] [illegible] [illegible] అనింది సుందరమ్మ.

"శాంత అడిగితే [illegible] [illegible] వాళ్ళ నాన్న పుట్టిస్తారంటాయి. మా శాంత అడిగినట్లల్లా ఆయనా ఆడాల్సిందే! ఆ తండీ కూతుళ్ళదంతా విచిత్రంగా వుంటుందిలే."

"ఒక్కగా నొక్క కూతురాయె. ఆ బిడ్డ ముచ్చటగా వుంటే ఆయనకు సంతోషం" అనింది సుందరమ్మ.

"అంతేగాదమ్మా! అది నొప్పితే ఆయనకు ఖేదంగా వుంటుంది. దాని మాట కాదంటే, నా మీద కోప్పడుతారు. శాంత వాళ్ళ నాన్న ముద్దుల బిడ్డ" అనింది నరసమ్మ గారు.

"అదిగాదత్తయ్యా! మొన్న సుబ్బమ్మ వాళ్ళొచ్చారు. ముద్దులంటే నా కిష్టం. బాల నాగమ్మ కథ చెప్పించమని మా అమ్మనడిగాను. ఆమె ఒద్దు పొమ్మంది. ఇంతలో మా నాన్న గారితో చెప్పాను. వెంటనే వాళ్ళను పిలిపించి చెప్పించారు. అందుకని మా అమ్మ అలాగంటుంది. నాదేం తప్పు అత్తయ్యా!" అని శాంత బదులిచ్చింది.

"ప్రొద్దయింది వస్తానమ్మా! యీ పాతిక రూపాయలు మా అమ్మాయి పాటకు గాను ఉంచుకో! తక్కింది తరువాత పంపుతాను" అని నరసమ్మ గారినీ అనకముందే,

"అత్తయ్య కొచ్చిన సంగీతమంతా నాకు నేర్చుకోవాలనుంది. అందుకు దినమూ రెండు పూటలు పాట కొస్తానత్తయ్యా!" అనింది శాంత.

"అలాగే నేర్చుకుందు లేమ్మా! ప్రక్కయింటేగా! రెండుపూటలు గాకపోతే నాలుగు మార్లయినా నేర్చుకుందువు లే!" అనింది సుందరమ్మ.

నరసమ్మ శాంతా యింటికి పోవడానికి లేచారు. వీధిగుమ్మం దాకా పోతూ శాంత రాముని చూస్తూ,

"రేపొద్దున్నే సిద్ధంగా వుండాలి వనభోజనానికి పోవడానికి—సరే కదూ! రాముా!" అంటూ, వాళ్ళమ్మతో కూడా యింటికి వెళ్ళింది.

శాంత, రాముతో చనువుగా వుండడం, శారదమ్మకూ, ఆమె బిడ్డ గిరిజకూ, నచ్చలేదు. దాని తో బాగుండదని, ఆమె మాట వినదని వాళ్ళమ్మ అనడం లేదు. శారదమ్మకు శాంతను, పెద్దయితే తన కొడుకు సోమశేఖరానికి చేసుకోవాలని వుంది. సోమశేఖరాన్ని యింట్లో 'సోమూ' అంటారు. సోము కటిక అమాయకుడు. శాంతకంటే రెండేళ్ళు పెద్దవాడు. కాని తెలివి తేటలు సున్న. వాని శాంతతో ఆడు కోవాలని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

(మిగతా 62 వ పేజీలో)

"ఆ"—అన్నాడు ఆశ్చర్యం వెలిబుచ్చుతూ వెంకట్రామయ్య—"ఏమిటిలా కంగారు పడుతున్నారు?"—వెకిలిగా నవ్వాడు శెట్టి.

"కంగారు కేముంది? నే నిచ్చిన కాయ.. నే నిచ్చిన ధరకే యిచ్చావా?"

"కొబ్బరికాయ ధర యింత క్రితమే పెరిగింది బాబూ....ఇది వ్యాపారం. అవతల ఆ ధరకే యిస్తున్నాను. మీకు మరో విధంగా యేలా చెప్పండి?"—అన్నాడు వినయంగా శెట్టి.

"నీటి బొండాల కంతి ధరా?"—అన్నాడు వెటకారంగా వెంకట్రామయ్య.

"నీటి బొండా లేమిటి బాబూ! బంగారం...." అంటూ గాసి దగ్గరకుపోయి రెండు కాయలు తీసి పగలగొట్టాడు శెట్టి! ఆశ్చర్యం! ఆ రెండు కాయల్లోనూ నీరు పుష్కలంగా వుండటమే కాదు. కొబ్బరికూడా అంగుళం మందంలో వుంది!

వెంకట్రామయ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.. జరుగుతున్నవి మాజిక్కా, మెస్మరిజముల్లాగ వున్నాయాయనికి!

"ఏం శెట్టీ—నా యింట్లో వున్న కాయను—నే కోసినప్పుడే యెందుక్కావ చెప్పటం న్యాయంగా వుందా?"—అన్నాడు వెంకట్రామయ్య.

"ఈ కాలంలో న్యాయం, అన్యాయ మేమిటి బాబూ! ఇదంతా వ్యాపారం."

"ఇంత కితం యివి నీటి బొండాలు అనే మాటలు చెలువ చేయవన్నావు. కానీ సరుకు నీ దగ్గరకు చేరటంతో బంగారం అంటున్నావ్. నా దగ్గరే యిన్ని విధాలుగా మాట్లాడవేమా? అదేం పోతుంది? చెప్పు?"

శెట్టి పెద్దపెట్టున నవ్వుతూ, "బాబూ! మీ రింకా చిన్నవాళ్ళు; అనుభవం తక్కువ. ఇదంతా వ్యాపారి లక్షణం—అవి నీటి కాయ లనుకుంటే—మీరు అంత చవకగా నాకిచ్చేవారా? చెప్పండి....ఇంతకీ కాయ మీకు కావాలా అక్కర్లేదా?"

వెంకట్రామయ్య నిట్టూరుస్తూ: "నీ మాటే నిజం కాదూ?"—అన్నాడు.

"అవునండీ....ఇంతకూ."

"అవతలవాళ్ళు కాయకోసం ప్రత్యేకించి బయలుదేర వస్తున్నామని పంపారు....మరి తప్పుతుందా?"—అన్నాడు నెమ్మదిగా వెంకట్రామయ్య.

రాజ్యలక్ష్మి శెట్టివంక చురచుర చూసింది. శెట్టి నవ్వుతూ: "చిత్తం" అన్నాడు. ★

# ★★ పరిత్యాగం ★★

(30 వ పేజీ తరువాయి)

గిరిజకు చిన్నతనాన్నుండి శాంతపై అసూయా ద్వేషం ప్రారంభమయినాయి.

మరునాడు ప్రొద్దున, రాము, శాంతా వాళ్ళతో గూడా వనభోజనానికి పోయాడు.

చీకటి పడేలోపుగా తోటలో అందరికీ భోజనాలు పెట్టింది నరసమ్మ. పిన్నలూ, పెద్దలూ! ప్రొద్దు పోయాక అంతా యిళ్ళు చేరారు. రాము యింటికి వెళ్ళాడు. అక్కడ జరిగిందంతా తల్లి అడుగుతూంటే, రాము చెప్పాడు. రాము తన పాఠాలు చదువుకొని నిద్రపోయాడు. ఏనాటికైనా మంచి రోజులు రాకపోతాయా! అనే ఆశతో సుందరమ్మ నిదురించింది.

ఐదారేండ్లు దొర్లాయి. రాము మెట్రిక్యులేషన్ పరీక్ష యిచ్చాడు. మంచి మార్కులతో పరీక్ష కావడంవల్ల గవర్నమెంటువారి స్కాలర్‌షిప్పు వచ్చి—ఆ వూరనే ఎఫ్. ఎ. చదవటానికి కాలేజీలో చేరినాడు. శాంతి కూడ మెట్రిక్యులేషన్ పరీక్ష నిచ్చింది. ఈడు వచ్చినపిల్లను, తల్లిదండ్రులు, చదువు చాలించుకోమని చెప్పినారు శాంతితో. శాంతికి కూడా కాలేజీ చదువులపై భ్రమ లేదు. అందువల్ల చాలించుకుంది.

కాలేజీకి వెళ్ళాక, రాముకు, మోహనుతో చాల స్నేహమయింది. కాని, మోహన్‌కు, చదువుపై శ్రద్ధ లేదు. అతడెప్పుడూ చిత్రాలు గీస్తూవుంటాడు. తల్లిదండ్రులు నెమ్మదిగా వుండేవాళ్ళు గనక తొందరజేస్తే వచ్చి కాలేజీలో చేరాడు. మోహన్‌ది పదిమైళ్ళ దూరంలో వుండే పల్లె. అందుచేత, ఒక గది బాడుగకు తీసుకొని, హోటలులో భోజనం చేస్తూ వుంటూన్నాడు. తన పుస్తకాలన్నీ రామును చదవమని—తాను విటూ బొమ్మలు వ్రాసుకొంటూ వుండేవాడు. అతని బొమ్మలు అప్పుడప్పుడూ పత్రికల్లో వేసేవారు. కొన్ని బహుమానాలు కూడా యిచ్చారు. చిత్రకళపై చాల ప్రేమవుంది. రాము చెప్పే భావాలకు, మోహన్ రూపాలు కల్పిస్తూండేవాడు. రాము మోహన్ వద్ద ఫోటోలు తీయడం నేర్చుకున్నాడు. మోహన్ రాముకు ఒక కెమెరా కొనిచ్చాడు. ఎక్కడికి వెళ్ళినచోట నుండి అపురూప దృశ్యాలు ఫోటోలుదీసి, వాటి నన్నిటినీ, తల్లికి, శాంతకూ రాము చూపిస్తూ ఆనందం కలిగిస్తూన్నాడు. రాము బీదవాడేనా, ఆ అలోచనే లేకుండా కాలం గడుస్తున్నది.

చైత్రశుద్ధ పున్నమ వచ్చింది. ఆనాడు, శాంతి పుట్టిన రోజు. అందుకని శ్యామరావింటికి, ఆయన చెల్లెలు, శారదమ్మ, బిడ్డలతో కూడా వచ్చింది. శాంతి పుట్టిన రోజున నరసమ్మ చాలా గొప్పగా వేడుక జేసి జరుపుతుంది. ఐదారేండ్లనుండీ, అన్ని పుట్టిన పండగలకూ, శాంత, సుందరమ్మకడనే అలంకారం తీర్చుకొనేది. ఆనాడు మేనత్త శారదమ్మ, శాంతకు జడ వేసి అలంకరిస్తాననింది.

"గిరిజకు నీ వలంకారం చెయ్యరాదా! దానికింకెవరు జేసినా పనికిరాదు. నేను సుందరమ్మత్త వద్ద జడేసుకొని వస్తా" నంటూ పూల బుట్ట చేత బట్టుకొని శాంతి సుందరమ్మింటికి పోయింది. శారదమ్మ ముఖం చిన్నబోయింది.

"నీ పిచ్చిగానీ, అది నీ దగ్గరకైనా వస్తుందా! మనం, దాని కండ్లల్లో బడతామా! మా అన్నయ్యంటూ నీవు విరగబడడమే గాని, ఇక్కడికొస్తే ఇదే మర్యాద. ఎన్ని జరిగినా మీ అన్నయ్య యిల్లుగనక నీకేమీ సిగ్గు లేదు!" అంది, గిరిజ తల్లిని. కిటికీలోనుండి నరసమ్మగారు అంతా వినింది. ఏమైనా అంటే, ఆడపడుచు నొచ్చుకుంటుందని ఆమె వూరుకుంది.

"ఆ ముసుగులో మాటకూడా, యీసారి వైటిస్తుంది. తొందర యెందుకే," అనింది శారదమ్మ కూతురితో!

"ఆ! చూస్తూండూ! పాపమని, శాంతను సోముకిచ్చి పెండ్లిజేస్తారనుకున్నావుకామూ! అసలు నరసమ్మత్త పడనిస్తుందా! ఒకరు చెప్పితే శాంతి వింటేగా!"

"ఒకరితో మన కేమి పని! మా అన్నయ్యనే అడిగేస్తా! ఏం చెబుతాడో చూస్తాముగా!"

"ఏం చూచేది? వ్రతానికి ఎలాగన్నా శాంతి నిచ్చేదంటాడు. అప్పుడు నీ ముఖమెక్కడ బెట్టుకుంటావూ!" అనింది గిరిజ.

"మా అన్న ఆ మాటే అంటే, మరీ గడప త్రొక్కితే ఒట్టుబెట్టు" అని శపథం బట్టింది శారదమ్మ. నరసమ్మ సంభాషణంతా విని తెలియనట్టుంది. ఆమె బొందిలో ప్రాణముండగా శాంతను సోముకి దలచలేదు. అసలు శాంత వినదూ, వినదు! శ్యామరావు చెల్లెలి సంతోషం కోసం, బిడ్డకపచారం ఎలా చేస్తాడూ?

★

రాము కెమెరా సరిజేశాడు,

"శాంతా! అలా కొంచెం [illegible] గా!" ఇంతలోనే కెమెరా "క్లిక్" మని చప్పుడైంది. అప్పు

పడిపోయింది, నీబొమ్మ లేవు మాటుపులేగాని” అని శాంతకు దగ్గరగా పోయాడు. ఆ గున్న మామిడిచెట్టు వాళ్ళ ప్రేమకు పులకరించింది కాబోలు, వారిపై పూలు రాల్చింది. తలంబ్రాలు పోసిన వధూవరుల్లాగా వాళ్లు కనిపించారు దూరంగానున్న సుందరమ్మకు. శాంతా, రాములు ఏమీ గమనించలేదు.

శాంత రాము కౌగిలిలో పరవశమైంది. ఇంతలో మెలకువ కలిగినట్లై, “అయ్యో పూలు నలిగిపోయేమో!” అనుకుంది. “లేదులే!” ఆమె నవ్వుతున్నట్టుంది. ఇంటికి పో!” అని శాంతను పంపించి తానింట్లోకి పోతూవుంటే అమ్మ పిలిచింది. మనసులో దిగులుపడ్డాడు రాము. తన అమ్మ చూచిందేమోనని లజ్జ పడ్డాడు. “అడిగితే యెలాగా!” అని భయం వేసింది. రాముకు పంచొమ్ములెండు వచ్చాయి! కానీ, అమ్మంటే, అతనికి చాల భయ భక్తులున్నాయి.

“పిలిచావామ్మా!” అన్నాడు బెదిరే హృదయంతో!

“నీవు చేసింది చాలా తప్పు పని నాయనా! ఇలాంటి వాడవని యెరక్కైనా తెలిస్తే మీ నాన్న కుండిన పరువూ, ప్రతిష్ఠా, మట్టిపాలు గావా! నీకేదో బుద్ధిమంతుడవనుకున్నా నేను! చదువుకున్నందుకిదేనా, నీవు నేర్చుకున్న గుణపాఠం. ఈ విషయం బయటపొక్కితే మన మీ పూళ్ళో వుండగలమా! దిక్కు లేనివాళ్లమే తండ్రీ! నీ విలా అవుతావని కలనైనా అనుకోలేదే!” అనింది, సుందరమ్మ కొడుకును.

అమ్మ పడిన ఆ వేదనకు రాముకు కళ్ళంట నీరు ధారగా కారింది. “క్షమించమ్మా! పరవశంలో తప్పు చేశాను. మరెన్నడుంగాని నీ పాదాల సాక్షిగ చేయను. క్షమించావమ్మా!” అని తల్లిని ప్రాధేయపడినాడు రాము.

“శాంత పెండ్లిగాని పిల్ల. శ్రీమంతుని బిడ్డ. ఏ ఐశ్వర్యవంతునికి భార్యగానుందో! నీ వామెను పాపపు తలంపుతో ముట్టుకొన్నావు. ఆమె శీలానికి కళంకం తెచ్చేవాడివి” అని మరీ బాధపడెటట్లనింది.

“క్షమించమ్మా! ఇంకెప్పుడూ చేయను.”

“ఏమో! ఎవరు నమ్మగలరూ!” అనింది, రాము మనసును శంకిస్తూ, సుందరమ్మ.

“ప్రమాణం చేస్తానమ్మా! నీ పాదాల సాక్షిగా మరెప్పుడట్టి పని చేయనమ్మా!” ఆమె సమాధాన పడినట్టుగ కొడుకువంక చూచింది. మెల్లగా యింట్లోకి నడిచింది. వెనువెంటనే రామూ నడిచాడు.

“అమ్మా! నీతో ఒక మాట చెప్పాలనుందమ్మా!” [illegible] తల్లివంక నిరీక్షించాడు రాము.

“ఏమిటి నాయనా! ఆ మాటా!” అంటామె. రాము చెప్పటానికి కొంత జంకాడు. కానీ చెప్పాలని నిర్ణయించుకొన్నాడు.

“శాంత నన్ను దప్ప అన్యుని పెండ్లాడనని ఒట్టు పెట్టుకుందమ్మా!—అప్పుడే నే నామెను కొన్ని వివరాలడిగాను. ఆమె తల్లిదండ్రులు ఒప్పుకోకుంటే యెలాగా అన్నాను. తన తల్లిదండ్రులు తన యిష్టాన్నే నెరవేర్చి తీరా గనింది. కాని, మరీ నే పట్టించినా,—ఒకవేళ వారొప్పుకోకుంటేనో! అన్నాను. అలా సంభవించదు. మరి సంభవిస్తే—‘ఆత్మహత్యే’ ననింది. అలా తల్లిదండ్రుల నెదిరించి—ఆత్మహత్య చేసుకోవడం తప్పన్నాను. మనసిచ్చిన వాణ్ణి విడిచి అన్యుల చేసుకునేందుకంటే— ఆత్మహత్యే నయం. దుర్భర జీవితంలో— నా కయిష్టంగా పెండ్లాడిన— నాకూ సుఖముండదు: నన్ను చేసుకోదలచినవానికీ సుఖముండదు” అని ఖండితంగా చెప్పింది. ఆ ఆశవల్లనే నలా చేశానమ్మా! లేకుంటే తొందరపడేవాణ్ణిగాదు” అని రాము చెప్పిన విషయమంతా వినింది, సుందరమ్మ. సుందరమ్మ తెలివిగలది. ఆమె ఊహలకందని భావాలంటూ లేవు. భక్తి సామ్రాజ్యంలో సుందరమ్మ అన్నీ నేర్చుకుంది.

“మానవు లనుకున్నట్టుగా— అన్ని పనులౌతాయా! అలాగైతే—మానవుణ్ణి పట్టపగ్గా లుంటాయా! ఎంతమంది మంచివాళ్లు మనకెదురైతే మారిపోలేదు. ఆశలు శాశ్వతాలు కావు. చిన్నతనంలో బుద్ధులు నిలకడగావు. నీ కనుభవం చాలదు — అందువల్ల నీ తప్పు దగ్గంగాదు” అనింది మళ్ళీ సుందరమ్మ.

“అంటే, శాంత మారిపోతుందనేనా మాట! పొరబడ్డావమ్మా! దైవం పూర్ణాయుష్షిచ్చివుంటే, శాంత బ్రతికివుండేలోగా మారదు. ఆమె మనసు నే నెరుగుదును స్పష్టంగా— తెలిసిగాని, తెలియకగాని, ఇతరులకు చెడుపు తలపెట్టినా తలపదు. దైవము మాత్రమే ఆమెకేలా ద్రోహం చేయగలదు! కాని, పెళ్ళి కాకముందే, నే నామెను ముట్టుకోడం— అది నా తప్పు. అందుకు నేను క్షమాపణ కోరుకున్నాగా!” అన్నాడు రాము.

ఇంతలో నరసమ్మ నౌకర్ను పంపింది సుందరమ్మను రమ్మనమని. వాడొచ్చి “అమ్మగారు రమ్మన్నారమ్మా మిమ్మల్ని!” అని చెప్పడంతో సుందరమ్మ పెరటిగుమ్మం నుండి నరసమ్మగారింటికెళ్ళింది.

రాత్రయింది. శాంత పుట్టిన పండుగకు పిలిచిన వాళ్ళంతా వచ్చి తాంబూలాలు తీసుకెళ్ళారు. కాని నరసమ్మ అడపడుచూ, ఆమె బిడ్డ గిరిజా మాత్రం మూతి బిగించి, విడిసిన మంచాల్లో నీలుక్కొన్నారు. సోమమాత్రం వాని మాటలు విడువలేదు. ఆ తిక్కవానితో యెందుకని శాంత నవ్వుకొంది. శారదమ్మ, గిరిజల నాలుక మీదా నానమ్మకు గిట్టలేదు.

శ్యామారావుగారు క్లబ్బునుండి వచ్చారు. శాంత—తండ్రికి నమస్కారం చేసింది. దీవించాడు బిడ్డను. “మా శాంత—నిజంగా శాంతి దేవతే. నీ పుట్టిన పండుగనాడు, నీ కోరికేమిటో చెప్పమ్మా!” శాంత సిగ్గుతో పలుకలేదు. ఇంతలో అక్కడున్న సోమూ అందరూ వినేటట్లుగా “మంచి మొగుణ్ణి గావాలంట మామయ్యా!” అన్నాడు. పరిచారికలూ, అంతా నవ్వినారు. ఇంతలో శారదమ్మ అందుకొని, “నీ కంటే మంచి మొగుణ్ణెవర్ని తెస్తాడుర్రా మీ మామ!” అనింది. శాంతకు కోపమొచ్చి వెళ్ళిపోయింది. ఆమె గదిలో పండుకొని యేడ్చింది. బిడ్డ కోపగించిందని తెలుసుకొని శ్యామారావు శాంత గదిలో కెళ్ళాడు.

“అత్తయ్య అనంగానే ఎందుకమ్మా అంత కోపం! ఏదో వెళాకోళానికి అంటుందిలే! అనంగానే నిన్ను సోముకిచ్చి పెండ్లి చేస్తానా!” అన్నాడు శాంతను లాలయిస్తూ శ్యామారావు.

“వెళాకోళానికి గాదు: నిజానికే అన్నాను. ఈసారి ఆ విషయమే తెల్చుకోబోదామనుకొన్నాను. శాంతను నా కొడుకిచ్చి పెండ్లి చేస్తానంటావా? యింతటితో మన సంబంధం తెంచుకుందామనుకున్నానా!” అనింది నిష్కర్షగా శారదమ్మ శాంత వుండే గది దగ్గరికెళ్ళి. శ్యామారావు తొందరపడలేదు. అప్పటి వాలకం చూస్తే యేదో కసిబసి అయ్యేటట్టే అందరికీ అవగాహనయింది. శ్యామారావు నెమ్మదిగా ఇవతల కొచ్చాడు.

“ఎందుకమ్మా ఆయాసపడుతావు, నెమ్మదిగా మాట్లాడితే పోదా! మరి సోముకు శాంతను చేసుకోవాలంటే— ఇలా మాట్లాడితే ఎలాగా చెప్పు. శాంతను నీవు ఒప్పించుకో— నా కేలాంటి అభ్యంతరం లేదు” అన్నాడు శ్యామారావు.

“అదంతా నాకు పని లేదు. నీ వన్నయ్యావు. చెల్లెలుని కివ్వవలసిన ధర్మం నీది. ఇస్తే యిస్తాను, లేకుంటే యీ యింట్లో ఒక్క క్షణముండను” అని శారదమ్మ మరీ తెగ చెప్పింది. శ్యామారావప్పటికి నెమ్మదిగానే వున్నాడు. తోబుట్టువు కంట తడిపెట్టడం మంచిది కాదని ఆయన తలంపు. శాంతను బతిమాలి అడిగి చూదాం! ఏమంటుందో!” అన్నాడు శ్యామారావు.

“మావాడు బి. ఏ. లూ, ఎం. ఏ. లూ చదివి దేశ ఉద్యోగమూ చేయక్కర లేదు.

వాళ్ళ నాన్నగారి ఆస్తి కావలసినంత వుంది. వాడు సంపాయించకపోతే యిప్పుడు వచ్చే లోటేమీ లేదు. బ్రతిమాలుకుంటావో — బెదిరిస్తావో నీ యిష్టం — అదంతా నాకు పనిలేదు యిస్తానంటావో — యివ్వనంటావో తెగ చెప్పితే చాలు. అందాకా, యీ యింట్లో మంచి నీళ్ళయినా తాగం" అని శపథం పలికింది శారదమ్మ.

శ్యామారావు కేం చెప్పటానికీ తోచలేదు. నరసమ్మ కూడా పలకలేదు. మెల్లగా శాంత గదిలోనుండి యివతల కొచ్చింది.

"అత్తయ్యా! పెండ్లి జేసుకుంటే బంధుత్వమా, లేకుంటే లేదా! ఈడూ జోడూ చూడ పనిలేదా! రేపు గిరిజ పెళ్ళి కూడా యిలాగే చేస్తావా?" అనింది శాంత. శారదమ్మ కండ్లు ఎర్రజేసింది. "సోమూ పోయి బండి తీసుకురా! మనకీ యింట్లో పనిలేదు. ముందు పోయిరా!" అని ప్రళయకాళిలా అన్నది.

నరసమ్మ శారదమ్మ కడ్డు వచ్చింది. "వదినా! శుక్రవారం, అదీ సంధ్యవేళ యింట్లో తగవులాడటం — అందుమూలంగా వెళ్ళిపోవటం మంచిది కాదమ్మా! నీవీ యింటి ఆడపడుచువు. శుభంగా శాంత పుట్టిన పండుగ రోజున — మనసు నొప్పించకమ్మా! నీ పాదాలు పట్టి వేడుకుంటాను. ఈ పూటకు నిలిచి, అంతగా అయితే రేపు పోదువు లేమ్మా! నలుగురిలో నగుబాట్లు చేయొద్దమ్మా మమ్మల్ని!" అని ప్రాధేయపడింది. శారదమ్మ వినలేదు. సోము బండి తెచ్చాడు. "మరి ఆ గడపలో కాలు పెట్టనంటూ" వెళ్ళిపోయింది శారదమ్మ బిడ్డలతోపాటు. ఆ రాత్రే. అందరి మనసులూ బాధపడ్డాయి. కానీ యెవ్వరేం చేయలేక పోయారు.

అన్నిటికీ దైవమే వున్నాడని అందరూ ఆనాడు ఉపవాసం పడుకున్నారు.

నరసమ్మ చాలా జాలిగుండె గలది. అంతే గాక ఆమె కన్ని పట్టింపులే. శుభమని శాంత పుట్టిన పండుగనాడు యింట్లో రభస, ఆ దినం శుక్రవారం. ఇంటి ఆడపడుచు యేడుస్తూ వెళ్ళిపోయింది. ఆమె మనసులో బెంగ పడింది. ఇలా జరిగింది. ఏం కీడు మూడనుందో నన్న భయం నరసమ్మ మనసులో ప్రవేశించింది. రాత్రంతా ఆమె నిద్రపోలేదు.

తెల్లవారింది. నరసమ్మ వళ్ళు మండిపోతూంది. "అమ్మ యింకా లేవలేదేమా" అనుకొని శాంత నిదుర లేపడానికి పోయింది. స్పృహ తప్పి కాస్తూంది జ్వరం. శాంతకు భయం వేసింది.

"నాన్నా! అమ్మకు తెలివి లేకుండా జ్వరం కాస్తూంది చూడవు రా!" అన్నది. శ్యామారావు ఆదుర్దాగా వచ్చి చూచాడు. జ్వరం తీవ్రంగా వుంది. నౌకర్ని పంపి డాక్టరుకు కబురంపాడు. ఇంతలో శాంత సుందరమ్మతో రాత్రి జరిగిందంతా చెప్పి పిల్చుకొని వచ్చింది. అప్పటికే డాక్టరు వచ్చి పరీక్ష చేస్తున్నాడు.

"డాక్టర్! ఏం జ్వరమండీ!" అన్నాడు శ్యామరావు డాక్టర్ని ప్రక్కకు దీసుకెళ్ళి.

"జ్వరం చెడ్డదే! జాగ్రత్తగా రాత్రింబవళ్ళూ చూడాలి. కొన్ని రోజులు గడిస్తేగాని యేమీ చెప్పటానికి లేదు. దైవం తోడు పడితే, నా సాయిశక్తులా శ్రమపడి మందిస్తాను. గంట గంటకూ వచ్చి చూచుకుంటాను. దైవమున్నాడని నమ్మండి!" అని డాక్టరు శ్యామారావు గారికి చెప్పిపోయాడు.

"రాత్రింబవళ్ళు జాగ్రత్తగా చూడాలన్నాడు డాక్టర్" అన్నాడు శ్యామారావు. శాంత కేడుపొచ్చింది, సుందరమ్మ శాంతనోదార్చింది. "నీ యిలవేల్పును మనసు పెట్టమ్మా! అన్నిటికీ భగవంతుడున్నాడు! అమ్మకు బాగయిందాక, నేను జాగ్రత్తగా యిక్కడుండి చూస్తూ, వేళకు మందిస్తూ వుంటాను గా, దిగులుపడకు!" అని సుందరమ్మ శాంతకు అండగా నిలుస్తానంటేటప్పటికి శాంతకు కొంత దిగులు తగ్గింది.

"సుందరమ్మగారూ! యీ ఆపదనుండి మమ్ముల కాపాడే భారం మీది. ఇంట్లో ఆడసంతెవ్వరూ లేరు. శాంత పసిపిల్ల; భయపడుతుంది" అని శ్యామారావు దీనంగా అడిగేటప్పటికి సుందరమ్మ మనస్సు కరిగి నీరయింది. సుందరమ్మ యెన్నడూ శ్యామారావును తలెత్తియినా చూచి యెరుగదు. అదే ప్రథమంగా ఆయన్ను చూడటం. తలవంచుకొనే మాట్లాడింది. "నరసమ్మ గారికి నయమయ్యేదాక నేను చూచుకుంటాను! మీరు భయపడకండి. అందరిపాలిట భగవంతుడే వున్నాడు!" అనింది సుందరమ్మ ఆర్తిలో నున్న ఆ హృదయాల కాప్యాయంగా. శ్యామారావు కోర్టుకు పోవటం మానేశాడు. నిరంతరం దైవాన్ని ప్రార్థించుకుంటూన్నాడు. రాము కూడా డాక్టరుకోసం వెళ్ళడం, మందులు తీసుకు రావడం, సరిగా పెట్టుకొన్నాడు. పది రోజులు గడిచినవి: జ్వరం తగ్గుముఖానికి రాలేదు. నరసమ్మ చాలా క్షీణించింది. బొత్తిగా తెలివి లేదామెకు. శ్యామారావెంతైనా ఖర్చు చేయ సిద్ధంగా వున్నాడు. ప్రాణం పోసే దాతవుంటే లక్షలు ధారపోయగలడు. శాంతా, సుందరమ్మా, రామూ రాత్రింబవళ్ళు ఆమెను చూస్తున్నారు.

నరసమ్మ బ్రతికే సూచనలేమీ లేవు. యిరవై ఒక్క రోజులయినవి. ఆనాడు రాత్రికల్లా శాంతా, శ్యామారావులను దుఃఖ సముద్రంలో ముంచి నరసమ్మ శాశ్వతంగా స్వర్గలోకం చేరింది.

నరసమ్మ గతించిన విషయం బంధువు లందరికీ తంతిద్వారా తెలిసింది. శారదమ్మకు కూడ తంతినిచ్చారు. హఠాత్తుగా యింత ఘోరం జరిగిందని, దీనికి తానే కారణమని కొంచెం విచారం శారదమ్మలో కలుగక పోలేదు. కానీ, మరో ప్రక్క ఆమెకు ఆశారేఖలు కూడ కనుపించినాయి. ఆమె ఆలోచనలో పడింది.

"అమ్మా! నరసమ్మత్త యెందుకు చనిపోయుంటుందమ్మా" అనింది గిరిజ.

"జాబులో కూడా రాశాడుగా మీ మామ ఇరవై రోజులు జ్వరంలో బాధపడి, యిరవై ఒకటో రోజు కాలం చేసిందని. మనం వచ్చి కూడా యీ ప్రొద్దుటికి యిరవై నాలుగు రోజులు."

"అయితే, ఆమె చావుకు మనమే కారణమని శాంతా, యిరుగు పొరుగు వాళ్ళూ, మామయ్యా అనుకోరూ? ఇప్పుడు మనం అక్కడికి పోవడమా, పోకపోవడమా." అనింది గిరిజ. సోముకు చెల్లెలి మాటలు అసహ్యంగా తోచినాయి.

"ఆనాడు నేను చెబితే విన్నారా? మీరు అనుకొన్న చోటు — అంతా నాశనం చేయడమే మీ పని. వెనక బుద్ధులూ — వికార మనుషులూ" అన్నాడు సోము. సోముకు నరసమ్మ అంటే, తన తల్లికంటే యెక్కువగా అనురాగం. ఆమె గతించిందంటే అతని మనసులో యేదో రాయి పడేసినట్లుంది. అమ్మా, చెల్లెలూ చేసిన పని చాలా అసహ్యమనిపించి, లోనవుండే ఆ వేదనను అణచుకోలేకపోయాడు.

"పోవడమా, పోకపోవడమా అన్నావే నీవు మనిషివా, రాక్షసివా? నీకు పాపం, పశ్చాత్తాపం లేదూ. మీ ముఖాలే చూడ గూడదనిపిస్తూంది. పాడు యింట్లో వుండేకంటే యెక్కడికైనా పోవడం నయం" అన్నాడు సోము.

"పోనీ లేరా సోమూ!" అయిపోయిన దాని కెందుకు అరుస్తావూ!" అనింది శారదమ్మ కొడుకును చూచి. సోము ఒకరి కెన్నడూ చెడ తలచినవాడు కాదు. అతనిలో హృదయ పరివర్తన కలిగింది. పోయి మామనూ, శాంతనూ చూచి క్షమాపణ వేడుకోవాలని తలచాడు. కాని యే ముఖం పెట్టుకొని పోవడమూ!" అన్న సందేహమాతన్ని కలచి పెట్టింది. అమ్మా, చెల్లెలూ నోరెత్తలేదు. "అడుగు పెట్టనన్నదానివి — మరీ, ఆ యింటి గడపేలా త్రొక్కుతావ్? సిగులేని బ్రతుకులు" అంటూ లేచిపోయాడు సోము.

(సశేషం)

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras

# పరిత్యాగం

(గత సంచిక తరువాయి)

పదవ రోజున శ్యామరావింటికి బంధువు లంతా వచ్చారు. శారదమ్మ బిడ్డలతో వచ్చింది. అందరూ "ఆమె చేసిన పని" అని వ్రేళ్లు మూతిపెడుతూన్నట్లనిపించింది రామునకు. శాంతి యెవ్వరితోనూ మాటలాడ లేదు. ఇంట్లో యే నిముషమైతేనూ ఎప్పుడూ సుందరమ్మ ఒడిలోనే యేడుస్తూ వుంటుంది. పది రోజులూ కర్మ జరిపారు. పన్నెండవ నాడు బ్రాహ్మణులకూ, బీద సాదలకూ అన్నం, వస్త్ర దానాలు విరివిగా జరిపారు. నగసమ్మపేట కాలేజీలకూ, హైస్కూళ్లకూ, ఆసుపత్రులకూ, శిశుపోషణాలయాలకూ శ్యామరావు విరాళాలిచ్చాడు. శ్యామరావుకు రామూ అన్ని పనులకు చేతి క్రింద వున్నాడు. ఏమి కావలసినా, ఏమి చేయవలసినా, వచ్చే పోయేవారికి విచారణలూ, అన్నీ రామే జరుపుతూన్నాడు. అప్పటికి రాముని చేయవలసిందిగా శ్యామరావు కోరితే, రాము కాదనలేక పెద్దవాని మాట గౌరవించి చేస్తూన్నాడు. శారదమ్మ, గిరిజల కండ్లలో కారం జల్లినట్లుగా వుంది. ఆ యింటికి రామే పెత్తనదారయ్యేట్లు సూచనలు కారికి కనపడినాయ్. కొన్ని లక్షల రూపాయల ఆస్తికి రాము అధికారి కాబోతాడని, పైగా బంగారు వంటి పిల్లను ముడేస్తాడని ఆశాలు దాగినట్లు ఆ తల్లి, బిడ్డలు ఆవేదన పడసాగినారు. ఏవిధంగానైనా ఇది జరుగకుండా చేయాలని వారు సంకల్పించుకున్నారు. కొడుక్కు కూడా యీ విషయం చెప్పదలచుకోలేదు.

పదమూడవ రోజు బంధువు లెవ్వరూ వుండకూడదనే నియమం ప్రకారం బయలుదేర వల్సారు. అందరూ శ్యామరావునూ, శాంతనూ ఓదార్చి వెళ్ళారు. శారదమ్మ కూడా అన్నను శాంతనూ [illegible] యింటికి వస్తే పొమ్మంది. అన్న ముందు [illegible] ఏం కేడుపులు యేడ్చింది. అంతా వెళ్ళి పోయారు.

అమ్మ గతించిన ఆ యింట్లో శాంత మంచం లేకపోయింది. సుందరమ్మ విడిచి శాంతి నిముషం కూడా వుండటం లేదు.

శ్యామరావు పిచ్చివాడిలా అయ్యాడు. ఆయనకు లోకమే తెలియడం లేదు. అన్యోన్యంగా వుంటూన్న దాంపత్యం హఠాత్తుగా కూలిపోయింది.

అప్పటికి శ్యామరావుకు నలబదేండ్లు వూర్తిగా లేవు. ఆ కారణంగా కొంతమంది బంధువులు మళ్ళీ పెండ్లి చేసుకోవలసిందిగా జాబులు వ్రాశారు. విచారించవద్దని వ్రాస్తే, వెంటనే ప్రయత్నం జరుపుతామన్నారు. కానీ శ్యామరావు కే కోశంలోనూ ఆ తలపు లేదు. ఘటనా కూడా పుట్టదు. శ్యామరావు చిన్నవంటి మనసు గలవాడు. చక్కగా చదువుకున్నాడు. శీలవంతుడు కూడా. పదహారేండ్ల పిల్ల కూతురుండిపోయిందాయెను. కూతు

## శ్రీ వై. సూర్యనారాయణ

రంటే అతనికి అనన్యమైన ప్రేమ. మరీ పెండ్లి చేసుకోవడం ఆమెకన్యాయమౌతుందని— అలాంటి దెవ్వరూ ఆయన చేయదలచడు. అసలు భార్యను తలచినప్పుడెల్ల కన్నీరు వరదలుగా ప్రవహిస్తుండగనేకి, అతడు పెండ్లి విషయం తలపెట్టనే లేదు. బంధువులకు ఆ విషయంగా అతడు ప్రత్యుత్తరాలు కూడ వ్రాయలేదు.

శారదమ్మ నెలలోగా వచ్చి వస్త్రం తీసుకొనిపోవలసిందిగా జాబులు వ్రాసింది. నెలలో గాకుంటే మరీ మూడు మాసముల దాక రావడానికి కాదని ఆమె తొందర చేసింది అన్నకు జాబుల ద్వారా. అన్న వచ్చి పోతే తిరువాతి తాను పోయి అన్నకు కల్లబొల్లి మాటలు చెప్పి [illegible] శాంతను సోమశేఖరానికి చేసుకొందు కెత్తులు వెన్నింది.

ఒకనాడు శ్యామరావు, రామును పిలిచాడు. ఎందుకోనని రాము వెళ్ళాడు.

"రామూ! మంచి చిత్రకారుడు కావాలి! మీ అత్తగారి చిత్రపటం పెద్దగా చిత్రించి యిచ్చేవాడు. డబ్బు యెంతైనా యిస్తాను. చెప్పు. మంచివాణ్ణిగా విచారించి త్వరగా యేర్పాటు చేస్తావా!" అన్నాడు శ్యామరావు రామూతో. రాము కొంత ఆలోచించి, వెంటనే మోహన్ జ్ఞప్తికి రాగా—

"అలాగేనండి మామయ్యగారూ! నా మిత్రుడొక మంచి చిత్రకారుడు. కాని డబ్బులు పుచ్చుకొనే వాడు కాదు. అతని కెవరైనా కొంచెం చెపితే తప్పక వ్రాస్తాడు" అన్నాడు రామూ, శ్యామరావుతో!

"ఊరక పని చేయించుకోవడం మంచిది కాదు రామూ! బహుమానంగా అతనికి సహాయం చేస్తాము. అతని పేరేమిటి," అన్నాడు శ్యామరావు.

"మోహన్ గొప్ప కళాకారుడు. సందేహం లేదు" అని సుందరమ్మగారి ఫోటో నొకటి తీసుకొని రాము యింటికి వెళ్ళాడు. వెంటనే మోహన్‌ను రావలసిందిగా జాబు వ్రాశాడు. అర్జంటుగా రమ్మని వ్రాసిన జాబు చూచుకొని మోహన్ ఎకాయెకి రాము యింటికి వచ్చాడు. అక్కడ దన్నీ విన్నాడు. అతనికి కొంత విచారం కలిగింది. చిత్రం వ్రాసి పెడతానన్నాడు.

శ్యామరావు చెల్లెలికి నెలలోగా రావద్దని వ్రాశాడు. సుందరమ్మ మృతి చెందిందని తెలిసి నప్పటినుండీ, సోము పూర్తిగా మారిపోయాడు. ఇంట్లో తన్నెవరైనా మాటలాడ వలసి వస్తే తప్ప, ఇతరం మాట్లాడటం లేదు. గిరిజా, శారదమ్మలు సోమును చూస్తే ముందర వలె దండించడానికి లేదు. ఎంత మాట్లాడించినా అమ్మా, చెల్లెండ్ర నతడు తిట్టటం ప్రారంభిస్తాడు.

ఒకనాడు ముందు [illegible] గోపాలు వీధి వెంట మందుల పేర్లు అరుచుకుంటూ పోతున్నాడు. "వశీకరణౌషధం" అన్న వాని అరుపు శారదమ్మ చెవిలో పడింది. ఆమె కేదో తలపు వచ్చింది. "గిరిజా! ఆ మందుల వాణ్ణిలా పిలవ్వే!" అనింది శారదమ్మ గిరిజతో, గిరిజ పిలిచింది.

"వశీకరణౌషధం మీకేమి పనికి గొడదమ్మా— దానిని వేళ్లలు ఉపయోగిస్తారు. ఎవరైనా లోబడాలంటే, దాన్ని తాంబూలంలో ప్రయోగించుతారు. అది మీ కెందుకమ్మా!" అన్నాడు గోపాలు.

"దాని ఖరీదు చెప్పయ్యా!" శారదమ్మ గోపాలు నడిగింది.



గిరిజ మేనమామకు తాంబూలం అందిచ్చింది

"ఒకసారి ప్రయోగించే ప్రమాణం నూరు రూపాయలు అవుతుంది" అన్నాడు నెమ్మదిగా గోసాయి.

"మోసం ఏమీ లేదుకదా! గోసాయీ! యిందులో" అనింది శారదమ్మ!

"మోసమా! నమ్మకం లేకుంటే వద్దులెండి, నా మందు నా కిచ్చి, మీ రూపాయలు మీరు పుచ్చుకోండి" అన్నాడు గోసాయి ఖచ్చితంగా! మందు అమోఘమైందనే నమ్మకం తోచింది శారదమ్మకు. గోసాయికి డబ్బిచ్చింది. అతడు మందిచ్చి వెళ్ళిపోయాడు. మందు చేతిలోనే పట్టుకొని శారదమ్మ ఆలోచించసాగింది.

"అది కాదమ్మా! నూరు రూపాయలిచ్చి కొన్నావే! దీంతో ఏం చేస్తామనుకున్నావూ! పైగా అబద్ధాలు చెప్పి, నా భర్త నాతో కలహిస్తాడని చెప్పావు. ఇంతకూ నాకు పెండ్లయినా లేదు" అనింది గిరిజ అమ్మతో.

"అది కాదు గిరిజా! శాంత చేత్తో యేలాగైనా యీ మందు, మన సోముకు ప్రయోగించేటట్టు చూడాలి!" అనింది శారదమ్మ.

"అది యీ జన్మలో కాదు. అసలు శాంత ముందు సోముకు తాంబూలాలు మిస్తుందటమ్మా! యిచ్చినాక, అలంకరించుకొని వాని ముందట కనిపిస్తుందా! నీకు రాను రానూ మతిపోతోంది. సోముకు జతగా తయారౌతున్నావు."

గిరిజ అమ్మను తప్పులు పట్టింది.

"మరి యేలా చేయటం!" అనింది శారదమ్మ.

"మామ మనకు లొంగితే, శాంత నెలాగైనా చేయొచ్చు. అది ఆలోచించు" అనింది గిరిజ.

"మరి మామ కెవరు దీన్ని ప్రయోగిస్తారూ! ఆయన్ని పెండ్లాడా లనుకున్న వాండ్లు కదా! చేయాలాపని. ఆయన కెవరి పిల్లనైనా యిప్పించడానికి, దీన్ని ప్రయోగించి చేస్తే, మామయ్యగారింట యెవరికి చెబుతారు, అప్పుడు, ఆ స్వంతానా వాళ్ళ పాలౌతుంది. అది మనకేం మేలూ? శాంత . చెడుతుంది, మనకు చెడ్డపేరొస్తుంది. ప్రయత్నించేటప్పుడు, ఫలం దక్కేటట్టు చూడాలి" అనింది శారదమ్మ. గిరిజ కేదో తోచినట్లయింది నవ్వు వచ్చింది.

"నే నాలోచిస్తాంటే నవ్వుగా వుందా? నీ పిల్లచేష్టలే నీవు, సోము కేమీ తెలియునీకు." అనింది శారదమ్మ.

"అది కాదమ్మా! మామయ్యను, నేనే పెళ్ళాడితే!" అనింది గిరిజ అనేక ధోరణిగా,—

"అసలు కొంత నేను చెప్పేదంతా గిరిజా, నా కన్నా. అందులోనే పడిపోయాను నిన్నా!" అనింది శారదమ్మ నిరాశాపూరితంగా—

"కాదమ్మా! మామయ్యకు నేనే తాంబూలంలో యీ మందు ప్రయోగిస్తా! అప్పుడాయన నన్నే పెండ్లాడతాడు. నేను చెప్పినట్లల్లా నడుచుకుంటాడు. శాంతను అప్పుడు మామయ్యచేతే ఒప్పించి అన్నయ్యకు పెండ్లి చేస్తాం. మామయ్య ఆస్తితో పాటూ, శాంత

కూడా మనదే అవుతుంది, సరేనా?" అనింది గిరిజ. "ఈ ఆలోచన బాగానే వుంది. కానీ, నీ వీ పని చేయడం మంచిదా! కాదా! అని, ఆలోచిస్తున్నా" అనింది శారదమ్మ.

"ఆలోచన ఎందుకమ్మా! మామయ్యేమీ ముసలాడేమీ కాదు. ముప్పయియేనిమి దేండ్లేగా, నా కిప్పుడు పద్దెనిమి దేండ్లు. మామయ్య బాగా చదువుకున్న వాడూ పూర్వం నుండి ప్రతిష్ఠగలవాడూ! అదీగాక, మేనమామలను యింతముందు పెళ్ళాడటం లేదు!" అని గిరిజ తన సమ్మతాన్ని చూపింది.

"అయితే నీ కిష్టమేనా గిరిజా! మామయ్యను పెండ్లాడటానికి!" అనింది తల్లి బిడ్డను చూచి నవ్వి.

"ఇష్టమేనమ్మా! అదిగాక, అన్నయ్యకు శాంతను గూర్చేందుకే నైనా ఒప్పుకుంటాను" అని తన నిశ్చితాభిప్రాయాన్ని తల్లి కెరుక జేసింది గిరిజ. శ్యామరావు రాగానే, ఆ క్రియను ప్రయోగించాలని, తల్లి కూతుళ్లు నిర్ణయించుకున్నారు. సోము కే గొడవా తెలియదు. అమ్మా కూతుళ్ళు తమ యత్నం ఫలించినట్లే భావించుకొని మురిసిపోతూ న్నారు.

మామయ్యను పెండ్లాడి, శాంతను, తన యిష్టంవచ్చినట్లు ఆజ్ఞాపించాలనుకుంది గిరిజ. శాంత, తన్నంటే లెక్క చేయదు. అన్ని ముఖాన్నే అడిగేస్తుందని — అకసంతా తీర్చుకోవాలనుకుంది. ఇక, తను చెప్పినట్టల్లా శాంత ఆడాలనీ, తప్పదనీ, తలచింది గిరిజ.

* * *

నరసమ్మగారి చిత్తరువు వ్రాయటం పూర్తి అయింది. ఇంకేదో కొద్దిగా అక్కడక్కడా తిళుకులు దిద్దియివ్వటమే కొరవ. మోహన్, శ్యామరావు గారిని రూమునకు తీసుకరమ్మని రాముతో చెప్పాడు. సాయంకాలంగా, శ్యామరావు గారు, రాముతో కూడా మోహన్ రూముకు వెళ్ళారు. వెంట శాంత కూడా వచ్చింది. నరసమ్మ గారి చిత్రువు యెదురు గుండా గోడ కానించింది. నిజంగా, ఆమె సజీవంగా ఆ రూములో అవతరించినట్లు తోచింది శాంతకు; శ్యామరావులకు. శాంత, అమ్మను తలచుకొని వెక్కి వెక్కి యేడ్చింది. "అక్కడక్కడా కొంచెం సవరించి, రేపు యింట్లో పంపుతాను" అన్నాడు మోహన్ శ్యామరావు గారితో. మోహన్ నేర్పుకు శ్యామరావు ముగ్ధుడైపోయినాడు.

మరునాడే, శాంతను సుందరమ్మకడనుంచి, శ్యామరావు చెల్లెలుండే వూరు వెళ్ళాడు. సుందరమ్మ నల్లా, శాంత తల్లిపోయిన దుఃఖం కొంచెం తగ్గిపోతూ వుంది.

మోహన్ శాంత బొమ్మ వ్రాసే విషయం యెవ్వరికీ తెలియదు. అదికూడా పూర్తి కావచ్చింది. అంతా పూర్తికానిచ్చి, శాంతకు చూపిద్దామనుకున్నాడు రాము. ఇంతలో ఊరికిపోయిన శ్యామరావుకూడా వస్తాడని.

సుందరమ్మా, రామూ, శాంతకు సంతోషంగా ఏవేవో కబుర్లు, కథలూ చెప్పతూ కాలం గడుపుతున్నారు. చెల్లెల వూరి నుండి శ్యామరావు చేరిన ఉత్తరం రాశాడు. ఇంక మూడు దినాలకంతా శ్యామరావు యింటికొస్తాడని, నరసమ్మ గారి చిత్తరువు తెచ్చి రాము తన యింట్లో పెట్టాడు. "ఆయన వచ్చినాక తీసుకపోయి, యివ్వవచ్చునని, దానికేదైనా పూజజేస్తారేమోనని, ఇంతలోనే ఆ యింట్లో పెట్టడం దేనికిలే" అనింది సుందరమ్మ కూడా. శాంత, చిత్రపటంకూడా తెచ్చాడు కాని, యెవ్వరూ కానకుండా, దాన్ని దాచిపుంచాడు. పెండ్లి నిర్ణయం జరిగిననాడు దాన్ని, శాంతకు జూపితే బాగుంటుందని, శాంతను, తనిచ్చే కానుక దేననీ, తలచాడు రాము.

శ్యామరావు చెల్లెలింట్లో, ఆనాడు తలకు బోసుకొని, పండుగ భోజనం తిన్నాడు. చెల్లెలు తెచ్చిన పంచలు కట్టుకున్నాడు. మూడు రాత్రులు నిద్రజేసి విడదామనుకున్నాడు. ఏదో పనిపైన, సోమశేఖరాన్ని ఆ పగలు యింట్లో లేకుండా బయటికి పంపింది శారదమ్మ.

"ఈ దినం మామయ్యకు పండుగజేశాము కదా! తాంబూలమీయమ్మా! నా పాడు చేతులతో యెలా యిచ్చేది!" అనింది శారదమ్మ, అన్న వినేటట్లుగా!

గిరిజ, ఆకులూ, వక్కపొడి, ఏలకులూ, లవంగాలూ, జాపత్రీ, జాజికాయా, ఇంకా యేవేవో వేసి, గోసాయిచ్చిన క్రియ దాంట్లో వేసి, తన చేత్తోనే మామకిచ్చింది.

"వేసుకో మామయ్యా! బాగుంటుంది!" అని నవ్వుతూ అందించింది.

"గిరిజా! నీవు బంగారుపిల్లవమ్మా! మొగుడెట్లాంటివాడు రానున్నాడో మరి!" అని, అమాయకంగా, మేనమామ, మేనకోడలితో ముచ్చటాడినాడు. కొంతసేపటికల్లా శ్యామరావుకు మత్తు ప్రారంభమై, అలాగే పడుకొని నిద్రపోయాడు. గిరిజ లేచివచ్చింది. అద్భుతంగా, అలంకరించుకుంది. అప్పుడే శ్యామరావు, మత్తునిద్రనుండి మేల్కొన్నాడు. ఎదురుగా నిలుచున్న గిరిజను చూచాడు. కామం అతని నావహించింది. గిరిజపై మరులుగొన్నాడు. అంతటి శీలవంతుడు, ఒక్క నిముషంలో సంపూర్ణంగా మారిపోయాడు. కామినీదేవతలా కళ్ళు మిటకరించి నవ్వింది గిరిజ.

"మంచినీళ్లు కావాలా, మామయ్యా!" అనింది గిరిజ.

"మంచినీరు నీ చేతులతో యిస్తే, అది పన్నీరవదూ, గిరిజా! నిన్ను జూస్తే నాకు మరి దప్పి నిలిచిపోయింది. ఒకమారిలారా!.... తానే లేచిపోయి గిరిజ చేయి పట్టుకున్నాడు.

"మామయ్యా! నేను గిరిజను. పెండ్లికాని పిల్లను నీ విలా చెయ్యడం న్యాయంకాదు మామయ్యా!" అని వగలమారి మాటలు బలికింది. గిరిజ, చాటునుండి అంతా చూస్తూంది శారదమ్మ.

"నేనే నిన్ను పెండ్లాడుతాను! తప్పేముంది! మేనమామనేగా! మీ అమ్మతోనే చెబుతాలే" అన్నాడు, వశీకరణౌషధానికి గురియైన శ్యామరావు.

"శాంతను — మా అన్నయ్యకిచ్చి పెండ్లి చేయాలి!" అన్నది గిరిజ.

"ఓస్, అంతేనా! పెద్దమాటేదో చెప్పతావేమో. ఎంతైనా ఖర్చుగానీ, ఎక్కడున్నా వుండనీ, తెప్పిద్దామనుకున్నా! ఇదేనా నీ కోరిక. అలాగే చేస్తాం. మనపిల్ల, మనింట్లోనే వుండిపోతుంది! అది. దానికీ మంచిది, మనకూ మంచిది. నీ కోరిక దానికే మేలు." అన్నాడు శ్యామారావు.

"అయితే శాంత కన్నయ్యానిచ్చి యెప్పుడు జేస్తాం పెండ్లి" అంది ప్రశ్నార్థకంగా గిరిజ.

"నీ వెప్పుడు చెప్పితే అప్పుడే! ఇదో— మరి మన పెండ్లి ముందు జరగాలి! మీ

సులేఖ
కలాలు
తృప్తికి
సర్వోత్తమ


EXEN INDUSTRIES
BOMBAY 8

# ఎందుచేత?

శ్రీకె

ఒక పైపిన్ను అస్తమానూ తప్పులు కొడుతూ వుండటం చూసి చూసి చివరకు మేనేజరిలా అన్నాడా మెతో:

"తప్పు లెక్కువగా దొర్లు తున్నాయి. ఏదేనా దుఃఖంలో వున్నారా?"

"మొన్న నే నాకు వివాహ మయిందండి."

అమ్మ నిలా పిలూ! గిరిజ అక్కడినుంచే "అమ్మా!" అని పిలిచింది. శారదమ్మ అక్కడికే వచ్చింది.

"గిరిజను నాకిచ్చి వెంటనే పెండ్లి చెయ్యాలి. లేకుంటే నే బ్రతకను!" అన్నాడు శ్యామరావు చెల్లితో!

"అంతమాటెందుకన్నా! నీకంటే నాకెక్కువేముంది! నీవంటే, శాంతను, సోముకిస్తావు గాని! నేనలా అనగలనా!" అని కొత్తిపొడుపుగా శారదమ్మ అన్నయ్యను అనింది.

"అప్పుడేదో మీ వదినకోసం అన్న మాట — అలా పట్టింపు పెట్టుకుంటే ఎలాగమ్మా! గిరిజతో చెప్పాను గా! శాంతను సోముకిచ్చి పెండ్లి చేస్తానని" అని సమాధానం చెప్పాడు.

"మరి, శాంత వస్తుంటే యెలాగా జరుగుతుంది పెండ్లి! అని సందేహాన్ని వెలిబుచ్చింది శారదమ్మ.

"అది వస్తేనదే మేమిటి? పసిపిల్ల చెప్పినట్లు మనం వినుకుంటామా, మనం చెప్పినట్లు అది వినదు మరుంటుందా! నీ కెందుకా సందేహం! అన్నిటికీ నేనున్నానుగా!" హామీనిచ్చాడు చెల్లెలికి.

వెంటనే పురోహితుని గమ్మని దగ్గరలోనే ముహూర్తం పెట్టుకున్నారు.

ఆ మూడురోజుల్లోగా — బంధువు లందరికీ పెండ్లి పిలుపులు పంపించారు. ఎకాయెకి, చెల్లెలుతో, ఆమె బిడ్డలతో శ్యామరావు వూరికి వచ్చాడు. తానే నిలబడి పెండ్లి పనులు చేయించాడు. అంతా, చకచకా, జరిగిపోతున్నాయి.

తండ్రి వచ్చినప్పటినుండి తన్ను జూడలేదు. పిలవనైనా లేదు. ఆయనతో పెండ్లికొడుకులా, తలూపుతూ వున్నాడు. మాడావిడిగా పెండ్లి పనులు జరిపిస్తున్నాడు.

శాంత కిదంతా చూస్తే భయమేసింది. మెల్లగా సోమును ప్రక్కకు పిలిచి అడిగింది. అతడంతా చెప్పాడు.

దిగులు గుండెతో శాంత యింటికెళ్ళింది. రాము దూరంగా శాంతను చూచాడు. ఆ మేదో విచారంగా కనపడిందతనికి. ఇంటికొస్తే కొడుకుకంతా చెప్పింది సుందరమ్మ. ఉన్నట్టే మిన్ను విరిగి పడినట్లయిందతని పై.

శ్యామరావుకూ, గిరిజకూ, మహావైభవంగా జరిగింది పెళ్ళి. శ్యామరావు కోర్టుకు కూడా పోవడం మానేశాడు. నిరంతరం గిరిజతోటి కాలం గడుపుతూ వున్నాడు.

"శాంత, యీడొచ్చిన పిల్ల. బయటకీ గాని, ప్రక్కింటికీ గాని పోవడం మర్యాద గాదనిండి" గిరిజ మగనితో. శ్యామరావు బిడ్డను పిలిచాడు. భయంతో తండ్రికడకు పోయింది శాంత. "ఈడొచ్చిన పిల్లవు. ఇల్లు విడిచి యెక్కడికీ పోరాదు. ప్రక్కింటి సుందరమ్మగారింటికి కూడా వద్దు. ఇది చెప్పడానికే పిలిచాను" అని, చెప్పాడు. శాంతకు జగమే క్రుంగినట్లయింది. ఇక బ్రతుకుపై ఆశ లేదని తోచింది. గిరిజ తన్నెట్లయిన తండ్రితో చెప్పి సోముకు వివాహం చేయిస్తుంది. తన రాము తనకు దూరమౌతాడు. ఇది సహించడం కంటే, సుఖంగా పెన్నానదిలో తలదాచుకుందామనుకుంది.

శాంత చూపులే కరవైనాయి రాముకు. అలాగే శాంతకూ, రాము కనిపించడం దుర్లభమయింది. మూడు మాసాలు గడిచాయి. శాంత కుస్కిపోతున్నది. కానీ యెవ్వరూ గమనించలేదు. ఒక్కసారి బాధంతా రాముకు చెప్పుకొని, తనివితీరా మాటలాడి, ఆత్మహత్య చేసుకొందామని నిర్ణయించుకుంది శాంత. కానీ రాముతో కలిసి మాట్లాడేందుకు వీలు లేదు.

ఇంతలో శాంత చెప్పిన మాట వినడం లేదనీ, దానికి తానంటే నిర్లక్ష్యమని శారదమ్మ చాడీలు చెప్పటం ప్రారంభించింది. శ్యామరావు శాంతపై కోపపడ్డాడు.

శాంతకు రాత్రంతా నిద్రపట్టలేదు. ఏడ్చి, ఏడ్చి, కళ్ళంతా వాచినాయి. ప్రక్కగదిలో ఏవో గుసగుసలు వినపడ్డా యామెకు. శ్రద్ధగా వినింది. శారదమ్మ గిరిజలు గుసగుసలాడుతున్నారు.

"శ్రావణశుద్ధ దశమి మంచి ముహూర్త మందట. గట్టిగా యింక పదిహేనురోజులు కూడా లేదు. శాంతా, అన్నయ్యలకు పెండ్లి జరిగిపోతుంది. అన్నయ్యతో రహస్యంగా చెప్పు యీ విషయం. ఆయనతో అన్నీ మాట్లాడాను. సరేనన్నారు. పెండ్లి కూడా వైభవంగా జరుపుదామన్నారు." గిరిజ రహస్యంగా అన్నట్లు గ్రహించింది శాంత. మళ్ళీ గుసగుసలు వినపడ్డాయి.

"నీ పుణ్యమంటూ శాంత వానికి భార్యయితే నా పుణ్యం పండినట్లే. ప్రొద్దున్నే సోముకీ విషయం చెబుతాను" ఇవి శారదమ్మ మాటలని అర్థమయ్యాయి శాంతకు. గుసగుసలు మళ్ళీ, — "అన్నయ్యా బొత్తిగా నాతో మాట్లాడటమే, మానేశాడు. అతని కోరకేగా నా యీ నాటకం. ఎందుకో నన్ను చూస్తే విసవిసమని వెళ్ళిపోతాడు. తనకు మంచి చేసే వాళ్ళను కూడ గుర్తించుకోడు" నిష్టూరాన్ని వెలిబుచ్చింది గిరిజ.

"లేమలేమ్మా! వాడు అమాయకోడూ! తెలియక లా వుంటాడు. కానీ, నీవంటే వానికెంత ప్రేమ. నా తెలివి, నీవే నిష్టూరపడితే యెలాగమ్మా!" "గుసగుసలు నిలిచాయి. శాంతకు గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. తల గిరగిర తిరిగిపోయింది. హృదయంలో శూలాలు ప్రాకినట్లయింది. నిర్ఘాంతపోయి శూన్యంలోకి చూస్తోంది. ప్రాణానికంటే యెక్కువగా ప్రేమించే తల్లి లేదు. తన్నే అపురూపంగా జూస్తూ, తనకై యెంతైనా ఖర్చు చేసి, తనానందమే, ఆనందంగా, యెంచుకునే తండ్రి, తన విచారమే లేకుండా పరాయివాళ్ళ స్వాధీనుడై పోయాడు, వంగినా, లేచినా అన్నిటికూ, తప్పులెంచుతూ, తిట్టాలు తినుతూ, మేనత్తా, ఆమె బిడ్డా పగ సాధిస్తున్నారు. ప్రేమించిన ప్రియుడు, రాము కొన్ని నెలలుగా కంట బడేందుకు లేదాయె. బ్రతుకుపై ఆశలు దూరమైనాయి. కానీ, యెలాగైనా రాముకీ సంగతి తెలియజెప్పి, అతడేమంటాడో తెలుసుకోవాలనుకుంది మనసులో శాంత. మెల్లగా లేచి పెరటి గుమ్మం తెరిచింది. రాము అక్కడికి, తనలాగే వస్తాడేమోనని చాలసేపు కాచింది. ఫలం కనుపించలేదు. ఆలోచనలతో తెల్లవారింది.

రాముకు దినదినమొక్క యుగంగా గడుస్తోంది. శాంత, ధ్యానమే కరువైంది. ఇక బ్రతకడం మెలాగా అనిపించింది. గతించిన గాథలన్నీ స్ఫురణకొచ్చాయి. హృదయం బాధపడింది. కొడుకు మదిలో తాపాన్ని గుర్తెరిగింది సుందరమ్మ. కాని తానేం చేయగలదు? చూస్తూ బాధపడుతోంది. శాంత పరిస్థితులు జూస్తే ఆమె దుఃఖసాగరంలో వుంది. ఇటు కొడుకు శాంతకై వాపోతూ

న్నాడు. వెన్నెలలు పూర్తిగా పోయి కాళరాత్రి క్రమ్ముకొంది ఆ కుటుంబంలో.

రాముకూడా, శాంతివలెనే పెరటి వద్ద కేచినాడు. కాని, శాంతా, రాములు ఒకరి కొకరు తటస్థించలేదు. దైవం కూడ వారికి ప్రతికూలించినాడు.

రాము ఒకనాడు వరిసమ్మగారి పటం తీసుకొని, తాను వచ్చిన సంగతి శాంతికు తెలిసేటట్లు, బయటవున్న నౌకరుతో, "శ్యామరావు గారింట్లోనే వున్నారా!" అన్నాడు.

"ఆ! వున్నారు బాబూ! పిలవమంటా రా!" అన్నాడు నౌకరు.

"పిలవొద్దు. ప్రక్కయింటి అబ్బాయి, వరిసమ్మగారి పటం వ్రాయించి తీసుకొచ్చాడని చెప్పు, ఆయనే వస్తాడు." అన్నాడు రాము. మేడదిగి గిరిజా శాంతమ్ములు వచ్చారు ఆ మాటలు విని. ఇంతలో నౌకరు వెళ్ళి చెప్పడంతో శ్యామరావూ వచ్చాడు. అందరికీ వెనకాల శాంతి వచ్చి నిలుచుంది. రాము శాంతిను చూశాడు. ఆమె దీనస్థితి చూస్తే రాముకు యేడుపొచ్చేలాగయింది. ఎలాగైనా శాంతితో మాట్లాడాలనిపించింది.

"మీ అమ్మగారి ఫోటో శాంతా! మీ నాన్నగారు వ్రాయించి తెమ్మంటే తెచ్చాను. ఇదుగో చూడు" అన్నాడు రాము శాంతిను జూచి.

"మేమంతా యిక్కడుంటే, శాంతితో నీకేం మాటలూ! పరాయి పిల్లతో మాట్లాడరాదని తెలిసి వుండక్కర్లా! మహా అయినవాడిలా పిలుస్తున్నావేం? వాకిటి కిర్రాళ్ళను యింటిదగ్గరకు రానీయొద్దని మీ కెన్నిసార్లు చెప్పింది" అని గిరిజ నౌకరును రొప్పింది. రాము, ఆశలన్నీ అడుగంటినాయి.

"పటమూ వద్దు; యేమీ వద్దు వెళ్ళిపో!" అంది గిరిజ.

"నాకేం. అలా నను చీటకరించి మాస్తా వెందుకూ!" అని ఏడుపు తోడుగా పలికింది శాంతదమ్మ. "అల్లరి పిల్లాడని నన్నెవ్వరూ ఇంతదాకా అనలేదు. నేనేమీ పనిలేక యిక్కడికి రాలేదు. శ్యామరావుగారు పటం వ్రాయించి, తీసుకురమ్మని చెప్పారంటేనే వచ్చాను. ఆయన అక్కరలేదంటే వెడతాను లెండి" అన్నాడు రాము గిరిజ మాటలకు ప్రతిగా.

"అయితే, మేం చెబితే పోవన్నమాట!" అనింది గిరిజ మరి గ్రుడ్లలో నిప్పులు గక్కుతూ.

"అదిగదమ్మా! తెమ్మని చెప్పింది మీరు గాదుగా! శ్యామరావుగారు తెమ్మన్నారు! ఆయనగారు లేమీ వద్దని చెప్పలేదుగదా!"

గిరిజకు రాము ఎదురు తిరిగి మాట్లాడడం, అందులో మగని యెదుటే—మగడు చూస్తూ వుండటం—అవమాన మనిపించింది. పగలేదు పుత్తో బిరబిర పోతూ!

"ఇక్కడ నిలుచుని యేం జూస్తావా పాడు ముఖంలోకి, పోయేటట్టుంటే వాడితో లేచి పోరాదూ! నీ పీడ మాకు వదిలిపోతుంది. సిగ్గులేని పాడుబ్రతుకొక్కటున్నావా ఏముందీ! ఇంకేమన్నా అయుంటే, యీ పరకు చచ్చివుండును. ఛీ! యింట్లోకి, యింకా నిలుచుంది" అని, శాంతి వాడి పోను సాంది.

మేడమీదనున్న సోము శేఖరం అన్నీ వింటున్నాడు. అతని గాళికి మొక్కింది. గిరిజా, అమ్మా, దినదినానికీ మితిమీరిపోతున్నారు. ఇక వూరుకుంటే లాభం లేదనుకున్నాడు. సరాసరి క్రిందికి దిగొచ్చాడు. కైలిత ట్టురమి చూశాడు. శ్యామరావు నిర్ఘాంతపోయి నిలుచున్నాడు. మామయ్యతో కోపంగా ఒకసారి చూశాడు. ఎదురుగా రాము వరిసమ్మ పటం పట్టుకొని నిలుచున్నాడు. శాంతి లోనికేగి యేడుస్తోంది. గిరిజ ముఖం చిట్లించుకొని కుర్చీలో భీష్మించుకొని కూర్చుంది.

"ఏం! అలా అమ్మా, కూర్చుండేదరూ అన్యాయంగా అందరిపైనా నోరు పారేసుకుంటున్నారూ! వూళ్ళోవాళ్ళందరనీ అంటే పడతారనుకున్నారా! మీ క్షేమమేనా మట్టూ మర్యాదలంటూ వున్నాయా! మామయ్య పటం దీసుకొమ్మంటే, వచ్చిన రాముపై నీ అధికారమేమిటి! అతడు బుద్ధిమంతుడు కాబట్టి సరిపోయింది. మరొకడైనా అయితే, మసిబూసేవాడు. ఏదో మామయ్యపై నుండే మర్యాదతో ఊరుకున్నాడు—" అని మెల్లగా రాముదగ్గర కెళ్ళి, ఆ పటం చేతికి దీసుకున్నాడు. "ఎంత బాగా వ్రాయించుకొని వచ్చినాడో చూడు మామయ్యా! అత్తయ్య బ్రతికున్నట్టుంది, ఈ పటం జూస్తుంటే. అతడేదో స్వామని ఉపకారంగా పటం దెస్తే, యీ రాక్షసుల కేం బుద్ధుందా! వీళ్ళ బ్రతుకులే యింత. వరిసమ్మత్తి యింటికి వచ్చి, ఆమె కన్యాయంగా "పటం అక్కరలేదు, తీసుకుపో" అన్న ఆ మాటలకి కళ్ళనీళ్ళు తెప్పించుంటుంది. పైన, అమ్మ ఫోటో జూడామని వచ్చిన శాంతినీ, నానా మాటలు అనడమా!" సోము రామువంక చూశాడు.

"రామూ రా! యీ కుర్చీపై కూర్చో. ఇది వ్రాసిందెవరో, చిత్రకారుని కేమివ్వాలో చెప్పు. తెచ్చిస్తాను" అని మర్యాదగా సోము మాట్లాడాడు. సోము మాటలకు రాము ఆశ్చర్యపోయాడు. శ్యామరావు నిలుచుండి పోయాడు. ఎవ్వరూ నోరెత్తలేదు.

"చిత్రకారుడు నా స్నేహితుడు గావడం వల్ల పైకమేమీ పుచ్చుకోడు. శ్యామరావు గారు నా మిత్రునికి సహాయం చేశారు. ఆ మాటకూడా చెప్పిపోదామనుకొని వచ్చా! ఏదో నన్ను తప్పుగా అర్థంచేసుకున్నారులే. క్రొత్తవారికదా!" అన్నాడు రాము లేస్తూ.

"అదిగాదులే! మావాళ్ళ బతుకులే యింతే. వారు మంచి చెప్పిందూ గమనించరు. మెప్పు చేతిలో మొగిలిపూవుంటే ఏం ప్రయోజనం రామూ!" అన్నాడు సోము.

"పటం జాగ్రత్తగా వుంచుకోండి! నే వస్తానూ!" అని శ్యామరావుగారికీ, సోముకూ నమస్కారం చేశాడు రాము. సోము, మళ్ళీ రాముకు నమస్కారం చేశాడు. శ్యామరావు మాత్రం చలించలేదు. అలాగే కట్టెలా నిలుచుండి వెర్రిగా చూస్తున్నాడు. రాము వెళ్ళిపోయాడు బరువు గుండెతో. తను శాంతిను చూశాడు. కానీ, మాట్లాడేటందుకు వడలేదని చింతించాడు. ఆమె యవస్థ చూస్తే చాలా బాధ కలిగింది. ఆ యింట్లో ఒక్క సోము తప్పా శాంతి కందరూ బాధ కలిగించేవాళ్ళే. సోముతో స్నేహం చేసి, శాంతి కెట్లాగయినా సంతోషం కలిగిద్దామనే ఆశతో రాము యిల్లు చేరుకున్నాడు.

(మిగతా 60 వ పేజీలో)

వేసవికాలంలో

మెదడును చలువపరచుటకు, శిరోజములను నల్లబరచి కుదుళ్ళను బలపరచుటకు,

కేసరిగారి

భృంగామలక తైలం

వెల రు. **2-0-0**

వాడిచూడండి

ఉత్పత్తిదారులు:

కేసరి కుటీరం లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14.

# పతిత్యాగం

(29 వ పేజీ తరువాయి)

సోము పటంతో యింట్లోకి వెళ్ళి శాంత కిచ్చాడు. "శాంతా! మీఅమ్మ చచ్చిపోయి ఏ లోకంలో వుందో గాని, యిప్పుడీ చిత్రంలో బ్రతికి ప్రాణంతో యీ యింట్లోనే వున్నట్టుంది. ఎంత బాగా వ్రాశాడో! పాపం! దబ్బేమీ పుచ్చుకోకుండానే వ్రాశాట్ట, రాము స్నేహితుడు. ఆయన పేరు మోహనట. వాళ్ళు, వాపసు దీసుకెళ్ళమంటూంటే, యిప్పించుకున్నాను. నీ కిష్టానని. ఈ పటం నీ గదిలో వుంచుకో!

"ఎందుకులే సోమూ! వాళ్ళందరికీ కోపాలొస్తాయి. ఆ పటం వెనక్కి పంపించెయ్యి" అనింది శాంత.

"వాళ్లు కోప్పడుతారని వాపసిస్తానా! ఈ యిల్లు నరిసమ్మది. ఆమె పటం యీ యింట్లో వుండితీరాల్సిందే. కాదని యెవరంటారో నే చూస్తానుగా! మా అత్తయ్య బంగారు తల్లి. అన్యాయంగా వీరు పొట్టబెట్టుకున్నారు.

సోము, శాంతతో చనువుగా మాట్లాడటం, గిరిజకూ, శారదమ్మకూ చాలా ప్రీతి గలిగించింది. అందుకే, సోము ఏమనిన్నా, వారు కోపపడలేదు.

"శాంతా!" అన్నాడు సోము కొంచెం దగ్గరకొచ్చి, "నీకు, గిరిజనూ, మా అమ్మనూ చూస్తే భయంగావుందా!" ఆమె పలుకలేదు.

> **బహుమానం**
>
> భార్య భర్తతో యిలా అంది:
>
> "ఈ యేడాది నా పుట్టిన రోజు పండక్కి యెక్కువ ఖర్చు చేసి బహుమానం కొనకుండా మీ రింతవరకూ కూడబెట్టిం దేదో నా కివ్వండి!— డబ్బుమాట నే చెప్పేది."

"నువ్వేమీ భయపడ నక్కరలేదు. వాళ్ళమైనా నిన్నంటే నాకు చెప్పు—ఏమీ భయపడక్కరలా! నేను కనుక్కుంటూ గా—వీరికి నీమీ దేమి యధికారమో! నోరుజబ్బి పూరుకుంటే వీరికి పురుతుంది. ఒకటికి పదంటే, రోగం కుదురుతుంది. అంతే." అన్నాడు సోము. శాంత కన్నీరు గార్చింది.

"ఊరికే నే, అన్ని మాట లంటూంటే నా న్నే చూస్తూ వుండిపోయాడు. ఇంక నీ వేం జేస్తావు సోమూ!" అనింది శాంతలో నున్న ఆశలను తలచుకుంటూ.

"మామయ్యనని ప్రయోజనం లేదు శాంతా! ఆయన మనిషే మారిపోయ్యాడు. ఆయన కేం జేశారో గాని,—అన్నట్టు మామయ్య వసారాలో వుండిపోయాడేమో!" అంటూ సోము తొందరగా పోయాడు. శ్యామరావు అలాగే నిలుచుండిపోయాడు. శాంత కూడా పోయి చూచింది. అతని కేదో తెలివి తప్పినట్లయింది. సోమూ శాంతా గలిసి అయన్ని తీసుకొచ్చి మంచంపై పడుకో బెట్టారు. గిరిజా, శారదమ్మలకు భయమేసింది. వెంటనే నౌకరును బంపి డాక్టరును పిలిపించారు. డాక్టరు చూచి, "మతిభ్రమ కలిగింది. ఇంట్లో యే గలభా వుండరాదు. చాల ప్రశాంతంగా వుంచాలి. లేకపోతే, ప్రమాదం జరిగేటట్టు. కనుక మీ యిష్టం. చాల జాగ్రతగా, యింట్లో, యెవ్వరేమీ మాట్లాడకుండా వుండాలి. ఆయనంత ఆయాసపడినా అడిగితే గాని, యేమీ యివ్వొద్దు. చెప్పినట్లు గా మాటిమాటికీ తిరిగా నయమౌతుంది" అన్నారు డాక్టరు. "సరే!" ననింది గిరిజ. డాక్టరు వెడదాము లేశాడు. మళ్ళీ వెనక్కి వచ్చి, "ఆయనకు కొంత నయం కాగానే, ఆయన్ని మాట్లాడించకండి. ఆయనకు చాలా విశ్రాంతి, వికాంతంగా వుండటం అవసరం. లేకపోతే నయమైనట్లే కనపించి, మరీ బలంచేస్తుంది. అప్పుడు చింతించి మేలుండదు. సెలవిప్పించండమ్మా!" అన్నాడు, చాల జాగ్రత్తగా ఉండాలనే సంగతి వాళ్ళకు హెచ్చరించి డాక్టరు వెళ్ళిపోయాడు.

శ్యామరావుకు, ఎంత తొందరగా బాగయితే అంత మేలని గిరిజా, శారదమ్మలు శ్యామరావు దగ్గర కాచుకొన్నారు. మరి పెండ్లిముహూర్తము దగ్గరకొస్తుంది. అలాగా శ్యామరావుకు బాగైతేగాని పెండ్లి జరపటానికి వీలుండదు. అప్పుడు జరక్కపోతే మరి యేవో మూఢాలనీ, మంచి దినాలు లేవనీ అన్నాడు పౌరోహితుడు. ఆ మాటలు గిరిజా, శారదమ్మలకు బాగా ఖ్యాపికన్నాయి. శాంత కూడా తండ్రి కెలావుందోనని ఆదుర్దాగా వుంది.

తండ్రి తన్నే మన్నాగానీ, ఆ విషమ రూపంలో ఆ తండ్రిపై యింతో ప్రేమ. తన నాన్న యినా బ్రతికుంటే, ఏనాటికైనా పెళ్ళి జరక్కపోతుందా అని తలచింది. శ్యామరావుకు రెండు రోజుల్లోనే నయమయింది. అందరికీ ముఖాలు వికసిస్తున్నాయి. శాంత మదిలో కొంత భారం తగ్గింది. మరనాలుగు రోజులు గడిచినాయి. శ్యామరావు, బాగా వున్నాడు. కానీ, అతని భార్య చిత్రపటం అతనిలో దాగివున్న నిజమైన ప్రేమను లాగింది. అంచేత, అతనికి తెలివి పోయింది. ఆ కొంతసేపూ, అతడు, తన అపచారాన్ని తలచి, ప్రమాదై పోయినాడు. ఇప్పుడు డాక్టరు మందువల్ల మామూలుగా తయారయ్యాడు. గిరిజ తన ప్రణయ దేవత. ఆమెను నిముషమైనా విడిచిపుండలేడు. కాని, అంత రాత్రిలో ఏం సమ్మ చూసేవుంది.

ఆనాడు శారదమ్మ కొడుకూ వచ్చింది. అపుంతమున్నా పోయాడు, అమ్మ దగ్గరకి సోము. రాత్రి పది గంటలయింది.

"చెప్పు దశమి శాంతకూ నీకు పెండ్లి చేద్దామనుకొన్నాడు మామయ్య. నీకు తెల్సునన్నాడు" అంది శారదమ్మ కొడుకుతో! శాంత పడుకొని వింటూంది.

"నువ్వు, నిజంగా అపదాని నిలాలయ్యాకో చెప్పుడికే తెలియాలి. ఇప్పటికే నరసమ్మకు చేసిన అన్యాయము చాలక, ఆమె బిడ్డయిన శాంత నిర్భాగ్య జరిగేదాక, మీ ప్రాణాలు నిలవ్వా? గిరిజమ్మా! మామయ్యను వలలో వేసుకొని—యీ నాటక మాడుతున్నావు! తెలివని యెంత పొగుడ్తామన్నా, మీ కష్టాలు కంటెందుకుండా పోతాయి. ఆ అదృష్టం గానిలా పోనుకుంటే, నీ బిడ్డమాత్రం యిక్కడానికి చెప్పు చోట్టిదమా. నువ్వు గొప్పదానివిగా వుండవలసిన దానివి. నీ కడుపున పుట్టికి పుట్టాముగా. మీరిద్దరూ, విషయం చేసిన పాపాలిప్పుడు బయటపడగా శాంతమ్మను ప్రక్కింటి రాముకిచ్చి పెండ్లి చేయాలండి. ఆమె మనసు దుఃఖిందే. మామయ్యతో నే నిలా అన్నానని